ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలిన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com



www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SUNDAY 05TH JULY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 109 COST : 3\- KHAMMAM, TELANGANA

ఆదివారం 05 జూలై 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక :109 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## పాపికొండల యాత్ర మళ్లీ ప్రారంభం

**రాజమండ్రి, భద్రాచలం నుంచి యధావిధిగా యాత్ర**

రాజమండ్రి,జూలై4 భద్రతా కారణాల దృష్ట్యా గత జూన్ చివరి వారంలో తాత్కాలికంగా నిలిచిపోయిన ప్రపంచ ప్రసిద్ధ పాపికొండలు బోటింగ్ విహారయాత్రకు ఎట్టకేలకు అధికారులు మళ్లీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గోదావరి నది ఉధృతి తగ్గుముఖం పట్టడం, పర్యాటక బోట్ల ఫిట్‌నెస్ మరియు భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ యాత్ర

➤ మిగతా 10వ పేజిలో..

# మిడ్జిల్‌లో నాటిన మొక్క ..మహావృక్షమైంది

- పేదలకు సేవచేసే భాగ్యం దక్కడం అదృష్టం
- పాలమూరు నుంచి ఎందరో మహానుభావులు వచ్చారు
- పాలమూరు బిడ్డలు పార పట్టగలరు..పాలన చేయగలరు
- మిడ్జిల్ నన్ను భుజానికెత్తుకుని ఆదరించింది
- మిడ్జిల్ మండల అభివృద్ధి బాధ్యత ఇక భట్టిదే
- బిఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచారు
- ఆ కుటుంబాలకు వేల ఎకరాల ఫామ్‌హౌజ్‌లు ఎలా వచ్చాయి



- మిడ్జిల్ రాజకీయ కృతజ్ఞతా సభలో సింఎం రేవంత్ రెడ్డి

మహబూబ్‌నగర్,జూలై4 ఆనాడు మిడ్జిల్ మండల ప్రజలు నాటిన మొక్క ఇవాళ మహా వృక్షమై, ప్రజలకు చేవ చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తొలిసారిగా 2006 జులై 4న మిడ్జిల్ ప్రజలు ఆశీర్వదించారని గుర్తు చేసుకున్నారు. 20 ఏళ్ల రాజకీయ జీవితం పూర్తయిన సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా మిడ్జిల్‌లో నిర్వహించిన కృతజ్ఞత సభలో సీఎం మాట్లాడారు. తన రాజకీయ ప్రయాణంలో కీలకమైన మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మిడ్జిల్, కల్వకుర్తి ప్రాంతాలకు గతంలోనూ గొప్ప గొప్ప నాయకులు ఉండేవారు. హైదరాబాద్ రాష్ట్రానికి తొలి సీఎంగా చేసిన బూర్గుల రామకృష్ణారావు మహబూబ్‌నగర్ బిడ్డే. ఎంపీగా, కేంద్రమంత్రిగా దేశానికి సేవలందించిన జైపాల్‌రెడ్డి ఈ జిల్లా బిడ్డే. 2006లో జడ్పీటీసీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన నన్ను ఇక్కడి ప్రజలు అక్కున చేర్చుకున్నారు. నాది ఈ నియోజకవర్గం కాకపోయినా.. నమ్మకంతో గెలిపించారు. మీరు నాపై పెట్టిన నమ్మకమే.. ఇవాళ నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిందని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని

➤ మిగతా 2వ పేజిలో..

# అభివృద్ధి కార్యాక్రమాల్లో వేగం పెంచాలి

- క్యూర్ పరిధిలో అర్బన్ హౌసింగ్ కు అత్యంత ప్రాధాన్యత
- రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలకు ఆధునిక శాశ్వత భవనాలు
- ప్రభుత్వ ప్రాధాన్యతల అమలులో సమన్వయంతో పనిచేయాలి
- అధికార యంత్రాంగానికి మంత్రి పొంగులేటి దిశానిర్దేశం




హైదరాబాద్,జూలై4:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో వేగం పెంచాలని, ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను

➤ మిగతా 2వ పేజిలో..

## పార్లమెంట్ వర్షాకాల షెడ్యూల్ ఖరారు

- జూలై20 నుంచి ఆగస్ట్ 13 వరకు సమావేశాలు
- ఎక్స్ వేదికగా వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు



న్యూఢిల్లీ,జులై4 పార్లమెంట్ వర్షాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారయ్యింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోషల్ మీడియా ఎక్స్‌లో పేర్కొన్నారు. జూలై 20 నుంచి ఆగస్టు 13 వరకు సమావేశాలు జరగనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సిఫారసు మేరకు పార్లమెంట్ 2026 వర్షాకాల సమావేశాలను నిర్వహించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. దేశ ప్రాధాన్యత కలిగిన కీలక అంశాలపై

➤ మిగతా 2వ పేజిలో..



## నిజమైన ప్రజానాయకుడు మన రేవంత్

- నిరంతరం పేదల సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్న వ్యక్తి
- మిడ్జిల్ సభలో సింఎం రేవంత్‌పై భట్టి ప్రశంసలు

➤ 2వ పేజిలో..

## ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బదీ చర్యలు

- ఆహార భద్రతను కట్టుదిట్టంగా అమలు
- అధికారులకు సిఎస్ సంజయ్ జాజూ ఆదేశం

హైదరాబాద్,జూలై4 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజారోగ్య పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఆహార భద్రతా నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని, కల్తీ ఆహార పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం తనిఖీలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం సిఎస్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్ కంట్రోలర్ విభాగం, ఫుడ్ సేఫ్టీ విభాగాలు సమన్వయంతో పని చేస్తూ రాష్ట్రంలో ఆహార భద్రతా ప్రమాణాల అమలు, నాణ్యతలపై నిరంతరం తనిఖీలు నిర్వహించి ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు ఉన్న రెండు విభాగాలను ఏకతాటిపై నడిపేందుకు తగిన ప్రతిపాదనలను వారం రోజుల్లోగా సిద్ధం చేయాలని సిఎస్ సూచించారు. దీంతో ఆయా విభాగాలు సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు అవకాశం ఉందన్నారు. ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధానాన్ని అధ్యయనం చేసి మన రాష్ట్రంలో కూడా తగిన విధంగా అమలు చేసేందుకు తగిన ప్రణాళికలను రూపొందించాలన్నారు.

## ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకుంటా

**20 ఏళ్ల రాజకీయ ప్రస్థానంపై రేవత్ భావోద్వేగ పోస్ట్**



హైదరాబాద్,జులై4 ఇరవై ఏళ్ల రాజకీయ ప్రస్థానం తన జీవితంలో ప్రత్యేక అధ్యాయమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తన రెండు దశాబ్దాల రాజకీయ ప్రస్థానం గురించి ఎక్స్‌లో భావోద్వేగ పోస్ట్ చేశారు. ఈ

➤ మిగతా 2వ పేజిలో..

## కవితకు ఎన్నికల సంఘం షాక్

- టిఆర్ఎస్ పార్టీ పేరు మార్చుకోవాలని నోటీస్
- అలాంటి ప్రసక్తి లేదంటూ స్పష్టం చేసిన కవిత
- అవసరమైతే సుప్రీంను ఆశ్రయిస్తామని వెల్లడి



హైదరాబాద్,జులై4 కల్వకుంట్ల కవిత స్థాపించిన 'తెలంగాణ రక్షణ సేన' టీఆర్ఎస్ పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. కవిత కొత్త పార్టీ పేరును మార్చాలంటూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రక్షణ సేన పేరుపై ప్రజల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయని ఎలక్షన్ కమిషన్ పేర్కొంది. 15 రోజుల్లో మూడు ప్రత్యామ్నాయ పేర్లు సమర్పించాలని ఆదేశించింది. లేని పక్షంలో దరఖాస్తును మూసివేస్తామని

➤ మిగతా 2వ పేజిలో..



## నేడు, రేపు భారీ వర్షాలు

- కామారెడ్డి జిల్లా బిక్నూర్‌లో 5.9 సెం.మీ.
- రాష్ట్రవ్యాప్తంగా పడిన ముసురు వానలు
- మేడిగడ్డకు 75 వేల క్యూసెక్కుల వరద

హైదరాబాద్,జులై4 వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం కారణంగా ఆది, సోమవారాల్లో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఆదివారం భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. రాష్ట్రవ్యాప్తంగా శనివారం ముసురు వానలు పడ్డాయి. కామారెడ్డి జిల్లా బిక్నూర్‌లో అత్యధికంగా 5.9 సెంటీమీటర్ల వర్షపాతం నమోదవ్వగా.. ములుగు జిల్లా మల్లంపల్లిలో 5.6, సిద్దిపేట జిల్లా కొండపాకలో 5.4, కామారెడ్డి జిల్లా లింగంపేటలో 5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లోనూ పొద్దంతా ముసురు పడింది. కామారెడ్డి జిల్లాలో రెండు

➤ మిగతా 2వ పేజిలో..

## యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

- ఇంధనంపై ప్రజలను భయపెట్టే యత్నాలు జరిగాయి
- అయితే సమర్థంగా సవాళ్లను అధిగమంచగలిగాం
- రాజస్థాన్‌లో గ్రీన్ రిఫైనరీని ప్రారంభించిన ప్రధాని మోడీ

జయపుర,జులై4:పశ్చిమాసియా సంక్షోభం వేళ దేశంలో ఇంధన సంక్షోభాన్ని విజయవంతం ఎదుర్కొన్నట్లు ప్రధాని మోడీ అన్నారు. ప్రజలను భయపెట్టే ప్రయత్నాలు జరిగాయి. రాజకీయాలు చేశారు. కానీ వారి కుట్రలు ఫలించలేదు. కొన్ని చిన్న

➤ మిగతా 2వ పేజిలో..

# పార్లమెంట్ వర్షాకాల షెడ్యూల్ ఖరారు

అర్థవంతమైన చర్చలు, సమగ్ర చర్చోపచర్చలు, నిర్ణయాలు తీసుకునేందుకు ఈ సమావేశాలు వేదిక కానున్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇక ఈ సమావేశాల్లో పలు కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టే అవకాశముండగా దేశ ఆర్థిక వ్యవస్థ, జాతీయ భద్రత, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమం, ఇతర సమకాలీన అంశాలపై కూడా ఇరు సభల్లో విస్తృతంగా చర్చలు జరిగే అవకాశం ఉంది. అలాగే ప్రతిపక్ష పార్టీలు కూడా వివిధ ప్రజా సమస్యలను సభలో ప్రస్తావించే అవకాశముంది. ఇటీవలి పరిణామాలు, దేశీయ, అంతర్జాతీయ అంశాలతో పాటు పలు రాష్ట్రాలకు సంబంధించిన సమస్యలను కూడా ప్రతిపక్ష పార్టీలు ఈ సమావేశాల్లో ప్రస్తావించే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వం కూడా తన కీలక విధానాలు, సంస్కరణలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను సభ ముందుకు తీసుకురానుంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముందు ముగియనున్న ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు, చర్చలు జరిగే అవకాశముందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వర్షాకాల సమావేశాల్లో ఎన్డీఏ ప్రభుత్వం పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. ముఖ్యంగా రెండు రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకురానున్నట్లు తెలుస్తోంది. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజనను సవరణలతో మళ్లీ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ బిల్లులో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీల సభ్యుల సంఖ్యను 50 శాతం పెంచే ప్రతిపాదన కూడా ఉండొచ్చని సమాచారం. ఇక ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వాన్ని పలు అంశాలపై నిలదీయడానికి సిద్ధమవుతున్నాయి. ముఖ్యంగా నీట్ ప్రశ్నాపత్రం లీక్ వ్యవహారం, అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలు, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్య వంటి అంశాలపై కేంద్రాన్ని ఇరుకున పెట్టేందుకు వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం. దీంతో ఈసారి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

# ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకుంటా

➢ మొదటి పేజి తరువాయి

20వసంతాల ప్రయాణం ఎన్నో విజయాలు, మరెన్నో సవాళ్లు... ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం...అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజలతోనే తన అనుబంధాన్ని కొనసాగించినట్లు తెలిపారు. మిడ్జిల్‌లో సాధారణ రాజకీయ కార్యకర్తగా ప్రారంభమైన తన ప్రయాణం, ఇవాళ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ప్రజల గుండెల్లో 'రేవంతన్న'గా నిలిచే స్థాయికి చేరడం వెనుక ప్రజల విశ్వాసమే కారణమని సీఎం పేర్కొన్నారు. లక్షల అక్షరాలతో రాసినా... కోట్ల పదాలతో చెప్పినా... ఈ రెండు దశాబ్దాల ప్రజా జీవితం ఒక మధుర జ్ఞాపకమని పేర్కొన్న రేవంత్ రెడ్డి... ప్రతి సందర్భంలో, ప్రతి సంఘటనలో, ప్రతి సంఘర్షణలో తనతో కలిసి నడిచిన ప్రజలు, కార్యకర్తలు, ఆత్మీయులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ పునర్నిర్మాణంలో శ్రామికుడిగా, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే సేవకుడిగా తన బాధ్యతను నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా...'రేవంతన్న'గా ప్రజల హృదయాల్లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటానని భావోద్వేగంగా పేర్కొన్నారు.

## భట్టి విక్రమార్క గోబెల్స్ ప్రచారం

- **అప్పులపై తప్పుడు లెక్కలు**
- **రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారవు**
- **బిఆర్ఎస్ దిగిపోయేనాటికి అప్ప రూ.4.14 లక్షల కోట్లు మాత్రమే.**
- **మీడియా సమావేశంలో మండిపడ్డ హరీష్ రావు**

హైదరాబాద్,జూలై4 బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మొత్తం అప్పు రూ.5.16 లక్షల కోట్లు అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పిన మాటలు అవాస్తవమని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ చేసిన రూ.15 వేల కోట్ల అప్పును కూడా బీఆర్ఎస్ ఖాతాలో చూపారని విమర్శించారు. రంకెలు వేసినంత మాత్రాన అంకెలు మారిపోవంటూ ఘాటుగా స్పందించారు. హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోయేనాటికి చెల్లించాల్సిన మొత్తం అప్పు రూ.4.14 లక్షల కోట్లు మాత్రమే. కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాలను కేసీఆర్ అమలు చేశారు. నిధులు లేవని కేసీఆర్ ఏనాడూ సంక్షేమ పథకాలను ఆపలేదు. ఎన్నో చేస్తామని ఆనాడు కాంగ్రెస్ నేతలు బాండ్లు రాసిచ్చారు. కాంగ్రెస్ నేతల అనుభవం స్కామ్‌లు చేసేందుకే ఉపయోగపడుతోందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర అప్పులపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసత్యాలు చెబుతున్నారని, హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని హరీశ్ రావు అన్నారు. రాష్ట్రంలో లేని అప్పులను ఉన్నట్టుగా చూపిస్తూ కాంగ్రెస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఎదుర్కొంటున్న వైఫల్యాల నుంచి, తమపై జరుగుతున్న డ్యామేజ్ నుంచి తప్పించుకునేందుకే భట్టి విక్రమార్క ఇప్పుడు కొత్త డ్రామాలకు తెరలేపారని, అందులో భాగమే ఇలా మాట్లాడుతున్నారని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రజలను ఆకట్టుకోవడానికి కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయలేక చేతులెత్తేస్తూ ఇలాంటి కుంటిసాకులను చెబుతున్నారు. ప్రజలను నమ్మించి ఓట్లు రాబట్టుకునేందుకే ఆనాడు గ్యారంటీ కార్డులు పంచారు. తీరా ఇప్పుడు వాటిని అమలు చేయాల్సి వచ్చేసరికి రోజుకో మాట, పూటకో సాకు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. కాంగ్రెస్ నేతలు కోపంతో ఊగిపోయినంత మాత్రాన వాస్తవాలు మారిపోవు. ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ ఈ విధమైన రాజకీయ ఎత్తుగడలు వేస్తోందని అన్నారు.

## నేడు, రేపు భారీ వర్షాలు

రోజులుగా విస్తారంగా వానలు పడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీకి వరద నీరు పోటెత్తుతోంది. ఎగువన ఉన్న మహారాష్ట్రలో వర్షాలు విస్తారంగా కురుస్తుండంతో వరద ప్రవాహం క్రమంగా పెరుగుతూ వస్తోంది. శనివారం సాయంత్రానికి ఇన్‌ఫ్లో 75 వేల క్యూసెక్కులకు చేరింది. ఆదివారం ఉదయానికి ఇది లక్ష క్యూసెక్కులకు చేరే అవకాశమున్నట్లు అధికారులు చెబుతున్నారు. ములుగు జిల్లాలోని బొగత జలపాతం వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. పర్యాటకులు.. అక్కడ సెల్ఫీలు, ఫొటోలు దిగుతూ సంబరపడుతున్నారు.

# కవితకు ఎన్నికల సంఘం షాక్

హెచ్చరించింది. టీఆర్ఎస్ పేరును కొనసాగించేందుకు వీల్లేదంటూ కవితకు ఈసీ లేఖ రాసింది. పేరు వివాదంతో కవిత కొత్త పార్టీ రిజిస్ట్రేషన్‌కు తీవ్ర అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో కొత్త పేర్లతో దరఖాస్తును సవరించాలని ఈసీ సూచించింది. ఈసీ లేఖపై కవిత స్పందించారు. తమకు అధికారికంగా ఈసీ నుంచి వచ్చిన రెండు అభ్యంతరాలకు సమాధానం ఇచ్చామని తెలిపారు. అయితే కొత్త పేర్లు ఇచ్చేది లేదని.. న్యాయపోరాటానికే సిద్ధమని కవిత స్పష్టం చేశారు. తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సంచలనంగా మారిన కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' సంక్షిప్త నామంపై కేంద్ర ఎన్నికల సంఘం (ఇఅఎ) పంపిన లేఖ రాష్ట్ర రాజకీయాల్లో పెను దుమారం రేపుతోంది. పార్టీ పేరు మార్చుకోవాలంటూ ఈసీ పంపిన నోటీసులపై పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత అత్యంత ఘాటుగా స్పందించారు. కేంద్ర ఎన్నికల సంఘం లేఖ తమకు అందిందని, వారు లేవనెత్తిన రెండు ప్రధాన అభ్యంతరాలకు తాము ఇప్పటికే పూర్తిస్థాయిలో చట్టపరమైన సమాధానాలు ఇచ్చామని ఆమె స్పష్టం చేశారు. తమ పార్టీ సంక్షిప్త నామం ఎప్పటికీ 'టిఆర్ఎస్ మాత్రమేనని ఆమె తేల్చి చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచించినట్లుగా తాము కొత్త పేర్లు గానీ, ప్రత్యామ్నాయ సంక్షిప్త నామాలు గానీ ఇచ్చే ప్రసక్తే లేదని కవిత మీడియా ముఖంగా కుండబద్దలు కొట్టారు. ప్రజా క్షేత్రంలో ఇప్పటికే 'టిఆర్ఎస్ పేరుతో తాము దూసుకుపోతున్నామని, ఈ తరుణంలో వెనక్కితగ్గే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఒకవేళ ఈసీ తమ వివరణను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తే, దీనిపై అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి న్యాయపోరాటం చేయడానికి కూడా తాము సిద్ధంగా ఉన్నామని ఆమె స్పష్టం చేశారు. పిలుపునిచ్చారు. భారత్ రాష్ట్ర సమితి నుంచి బయటకు వచ్చిన తర్వాత కవిత అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ కొత్త పార్టీని స్థాపించి, తెలంగాణ సెంటిమెంట్‌ను మళ్లీ రాజేసేలా 'టిఆర్ఎస్ ' అనే సంక్షిప్త నామాన్ని ఎంచుకున్నారు. గతంలో తన తండ్రి కేసీఆర్ నేతృత్వంలో కొనసాగిన పాత పేరును గుర్తుచేసేలా ఉండటంతో ఈ పేరు ప్రజల్లోకి వేగంగా దూసుకెళ్లింది. అయితే, టెక్నికల్ మరియు లీగల్ అభ్యంతరాల నేపథ్యంలో ఈసీ నుంచి 15 రోజుల గడువుతో నోటీసులు రావడం, దానికి కవిత ధీటుగా బదులివ్వడం తెలంగాణ పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ పరిణామం కవిత రాజకీయ ప్రస్థానానికి ఒక సవాల్‌గా మారినప్పటికీ, ఆమె దీనిని చట్టపరంగా ఎదుర్కొనేందుకు వ్యూహాలు రచిస్తున్నారు.

## మిడ్జిల్‌లో నాటిన మొక్క..మహావృక్షమైంది

పలు మండలాలు 2006లో డార్క్ మండలాలుగా ఉండేవి. నా రాజకీయ జీవితంలో కీలకమైన మిడ్జిల్ మండలానికి ఏదైనా చేయాల్సిన బాధ్యత నాపై ఉంది. ఈ మండలాన్ని దత్తత తీసుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరుతున్నానని ప్రకటించారు. నేను ఏనాడూ పదవి, అధికారాన్ని దుర్వినియోగం చేయలేదు. వందేళ్లుగా కులగణన జరగలేదు. రాష్ట్రంలో కులగణన చేపట్టి దేశానికే దిక్సూచిగా నిలిచాం. దొర దురహంకారాన్ని మరోసారి బొందపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ కోసం పోరాడిన గద్దర్ అన్నను దొర గడీ ముందు గంటల కొద్దీ నిలబెట్టారు. రాష్ట్రంలో పదేళ్లపాటు పేదలకు సొంతింటి కల నెరవేరలేదు. ఈ ప్రభుత్వం గ్రామగ్రామాన ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేదల కలను సాకారం చేస్తోంది. రూ.70వేల కోట్ల అప్పు ఉన్న రాష్ట్రాన్ని రూ.8.50 లక్షల కోట్ల అప్పుల స్థాయికి దిగజార్చారు. కేసీఆర్ ఏ గ్రామంలోనైనా డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చారా? మూడెకరాల భూమి ఇచ్చారా? కోటి ఎకరాలకు నీరు ఇచ్చారా?ఇంటికో ఉద్యోగం ఇచ్చారా? అంటూ ప్రజలను ప్రశ్నించారు. ఇసుక దోపిడీకి అడ్డువచ్చిన నేరెళ్ల దళితులను లారీలతో తొక్కించారు. పదేళ్లు తన కుటుంబానికి, బంధువులకు తప్ప.. ఎవరికైనా ఉద్యోగాలు, పదవులు వచ్చాయా అని అన్నారు. కేసీఆర్ కుటుంబం దోపిడీలు, దొంగతనాలు మళ్లీ మొదలు కావడానికి ప్రజాపాలన పోవాలా? కేసీఆర్‌కు గజ్వేల్‌లో వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఎలా వచ్చిందన్నారు. కేటీఆర్, కవిత, హరీశ్‌రావుకు రూ.వేల కోట్ల విలువైన భూములు, ఫామ్‌హౌస్‌లు ఎక్కడి నుంచి వచ్చాయని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మిడ్జిల్ డార్క్ మండల కాదు.. వెలుగు రేఖ అని నిరూపించాలన్నారు. 2006లో జెడ్పీటీసీగా తనపై పోటీ చేసిన రబ్బానీకి ప్రభుత్వ పదవి ఇస్తామని చెప్పారు. పేదల మధ్య పెరిగిన తనకు పేదల కష్టాలు, సమస్యలు తెలుసని అన్నారు. కానీ దొరలకు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన ఉండదన్నారు. అన్ని గ్రామాల్లో సమస్యలు పరిష్కారమైతే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క,ఎంపి మల్లు రవి, జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన ప్రజానాయకుడు మన రేవంత్

నాగర్‌కర్నూలు,జూలై4 తనను ఆదరించిన ప్రజల దీవెన పొందాలని, వారికి కృతజ్ఞతలు తెలపాలని వచ్చిన సిఎం రేవంత్ రెడ్డిది పెద్ద మనసని డిప్యూటి సిఎం భట్టి విక్రామర్క అన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న తపన, పేదలను ఆదుకోవాలన్న ఆకాంక్ష రేవంత్ రెడ్డిలో ఉన్నాయని అన్నారు. రేవంత్‌ను దగ్గరగా చూసిన వ్యక్తిగా ఆయనలో ఉదాత్తమైన ఆశయాలు ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా మిడ్జిల్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. రెండు దశాబ్దాల క్రితం తనను జడ్పీటీసీగా దీవించిన ఈ ప్రాంత ప్రజల చెంతకు, నేడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మారి కృతజ్ఞతలు చెప్పుకోవడానికి రావడం రేవంత్ రెడ్డి ఉన్నతమైన సంస్కారానికి నిదర్శనమని కొనియాడారు. కేవలం అధికారుల సలహాలకే పరిమితం కాకుండా, పేదోడి కష్టాలు స్వయంగా తెలిసిన నాయకుడిగా రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో అద్భుతమైన ప్రజాపాలన అందిస్తున్నారని, ప్రకృతి కూడా ఆశీర్వదించేంత మంచి సంకల్పంతో ఆయన నిరంతరం ప్రజల కోసమే పరితపిస్తున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆకలి లేని సమాజమే లక్ష్యంగా కోటి పదిహేను లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని, అలాగే 27 లక్షల మంది విద్యార్థులకు పాఠశాలల్లో పౌష్టికాహారం అందించడం ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధతను చాటుతోందని భట్టి విక్రమార్క వివరించారు. నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్లు, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం అక్కాచెల్లెమ్మలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ ప్రజా సంక్షేమమే అజెండాగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత పాలకుల హయాంలో నిరంతరం భయంతో బతికిన తెలంగాణ ప్రజలకు, నేడు నిజమైన స్వేచ్ఛా స్వతంత్ర జీవనాన్ని ప్రసాదించిన ధీశాలి రేవంత్ రెడ్డి అని డిప్యూటీ సీఎం కొనియాడారు.

# తొలిరోజు మంచులింగం దర్శించుకున్న 12 వేల మంది భక్తులు

జమ్ము,జులై4 కట్టుదిట్టమైన భద్రత... వాతావరణ అవాంతరాల మధ్య ... హర హర మహాదేవ్ అంటూ... బయల్దేరిన భక్తులకు ఈ ఏడాది అమరనాథ్ మంచుశివలింగ తొలి దర్శనమైంది. అమరనాథ్‌యాత్రలో భాగంగా శుక్రవారం తొలిరోజు 12 వేల మంది భక్తులు మంచులింగాన్ని దర్శించుకున్నారు. జమ్మూకశ్మీర్‌లోని హిమాలయాల్లో ఏటా ఈ సమయంలో ఏర్పడే మంచు లింగాన్ని పూజించేందుకు గురు, శుక్రవారాల్లో నువ్వాన్, బాల్‌టాల్ బేస్ క్యాంపుల నుంచి రెండు బృందాలు బయలుదేరాయి. శుక్రవారం దర్శనం చేసుకున్నవారిలో 9,350 మంది పురుషులు, 2,250 మంది మహిళలు, 200 మంది పిల్లలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# యుద్ధం వేళ ఇంధన సంక్షోభాన్ని అధిగమించాం

చిన్న ఇబ్బందులు తప్ప దేశంలో ఎక్కడా ఇంధన సరఫరా ఆగలేదని అన్నారు. శనివారం రాజస్థాన్‌లోని బాలోత్రా జిల్లా పచ్‌పద్రాలో దేశంలోని తొలి గ్రీన్‌ఫీల్డ్ సమగ్ర రిఫైనరీ–పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను మోడీ ప్రారంభించారు. సుమారు రూ.1.06 లక్షల కోట్ల విలువైన పెట్రోకెమికల్స్, రైల్వేలు, రహదారులు, మెట్రో, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్ ప్రసార ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. దేశ ఇంధన భద్రత, పశ్చిమాసియా యుద్ధం సమయంలో భారత్ ఎదుర్కొన్న సవాళు ్లు, వాటిని అధిగమించిన విధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియా యుద్ధం కారణంగా ప్రపంచ ఇంధన మార్కెట్లు తీవ్రంగా దెబ్బతిన్నాయని ప్రధాని తెలిపారు. ఈ సమయంలో భారత్‌లో ఇంధన కొరత వస్తుందని కొందరు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ప్రతిపక్షాలను ఉద్దేశించి ఆరోపించారు. ఏప్రిల్ నుంచి జూన్ మధ్యకాలంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరగడంతో ప్రభుత్వ చమురు మార్కెటింగ్ సంస్థలు రూ.75 వేల కోట్లకు పైగా నష్టాన్ని భరించాయని తెలిపారు. ప్రజలపై భారం పడకుండా కేంద్ర

ప్రభుత్వం లీటరుకు రూ.10 ఎక్సైజ్ సుంకాన్ని కూడా తగ్గించిందని పేర్కొన్నారు. భారత్‌కు పెద్దగా చమురు నిల్వలు లేవని గుర్తుచేసిన ప్రధాని.. యుద్ధం సమయంలో ముడి చమురు ధర బ్యారెల్‌కు 70 డాలర్ల నుంచి 120 డాలర్లకు పెరిగిందన్నారు. కొన్ని దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు 40–50 శాతం పెరగడమే కాకుండా రేషన్ విధానం కూడా అమలు చేశారని చెప్పారు. అయితే భారత్‌లో మాత్రం ఒక్కరోజు కూడా ఇంధన కొరత తలెత్తలేదని స్పష్టం చేశారు. సంక్షోభానికి ముందు భారత్ కేవలం 25–26 దేశాల నుంచే ఇంధనం దిగుమతి చేసుకునేదని.. కానీ యుద్ధం ప్రారంభమైన తర్వాత భారత దౌత్యపరమైన ప్రయత్నాల వల్ల 40కిపైగా దేశాల నుంచి చమురు, ఇంధనం దిగుమతి చేసుకున్నామని ప్రధాని వెల్లడించారు. దేశ ప్రయోజనాలు, ప్రజల సంక్షేమమే భారత్‌కు అత్యంత ప్రాధాన్యం అనే సందేశాన్ని ప్రపంచానికి ఇచ్చామని అన్నారు. భారత్‌కు అవసరమైన ఎల్పీజీలో దాదాపు 60 శాతం దిగుమతుల ద్వారానే వచ్చేదని.. అందులో 90 శాతం హోర్ముజ్ జలసంధి మార్గంలో గల్ఫ్ దేశాల నుంచే వచ్చేదని తెలిపారు. యుద్ధం కారణంగా సరఫరా దాదాపు నిలిచిపోయిన సమయంలో రిఫైనరీల సామర్థ్యాన్ని వినియోగించి కేవలం ఏడు రోజుల్లోనే దేశీయ ఎల్పీజీ ఉత్పత్తిని 35 వేల మెట్రిక్ టన్నుల నుంచి 54 వేల మెట్రిక్ టన్నులకు పెంచామని చెప్పారు. ఇప్పటివరకు ఎల్పీజీ ఉత్పత్తి చేయని కొన్ని ర్గి÷నైరీలను కూడా ఈ అవసరానికి అనుగుణంగా మార్చినట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా పైప్ ద్వారా సహజ వాయువు కనెక్షన్లను వేగంగా విస్తరించామని, 11 లక్షలకుపైగా కుటుంబాలకు కొత్త పీఎన్‌జీ కనెక్షన్లు అందించామని ప్రధాని వెల్లడించారు.మార్కెట్ అంచనాల ప్రకారం గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ ధర రూ.2,000 వరకు చేరే అవకాశం ఉన్నప్పటికీ.. ప్రస్తుతం రూ.950లోపే అందిస్తున్నామని పేర్కొన్నారు. పశ్చిమాసియా యుద్ధం 21వ శతాబ్దంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభానికి కారణమైందన్నారు. సమస్యను ముందుగానే అంచనా వేసి సరైన నిర్ణయాలు తీసుకున్నాం. దేశ వనరులను సమర్థంగా వినియోగించాం. దౌత్య శక్తిని సానుకూలంగా ఉపయోగించాం. అందుకే భారత్ ఈ సంక్షోభాన్ని విజయవంతంగా అధిగమించిందని చెప్పారు. ఇర పచ్‌పద్రా రిఫైనరీతో భారత్ ప్రపంచంలో నాలుగో అతిపెద్ద రిఫైనింగ్ దేశంగా మరింత బలోపేతమవుతోందని ప్రధాని తెలిపారు. ఈ సమగ్ర ర్గి÷నైరీకి ఏడాదికి 2.4 మిలియన్ మెట్రిక్ టన్నుల పెట్రోకెమికల్ ఉత్పత్తి సామర్థ్యం ఉందన్నారు. ఇది దేశ ఇంధన భద్రతను పెంచడంతో పాటు పెట్రోకెమికల్ రంగంలో స్వయం సమృద్ధికి దోహదపడుతుందని.. వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. అదనంగా జైపూర్ మెట్రో రెండో దశ, రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులు, జాతీయ రహదారులు, బికానేర్ సోలార్ పార్కులు, విద్యుత్ ప్రసార లైన్లు సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రధాని దేశానికి అంకితం చేశారు.

## అభివృద్ధి కార్యాక్రమాల్లో వేగం పెంచాలి

ఆదేశించారు. క్యూర్ పరిధిలో అఫర్డ్‌బుల్ ఎల్‌ఐజి అర్బన్ హౌసింగ్ స్కీమ్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణంపై శనివారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదల సొంతింటి కలను నెరవేర్చాలన్న సంకల్పంతో గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం

విజయవంతమైంది. ఇది దేశానికే ఆదర్శంగా నిలిచింది. ఇదే స్ఫూర్తిని క్యూర్ పరిధిలో చేపట్టబోయే అఫర్డ్‌బుల్ ఎల్‌ఐజి అర్బన్ హౌసింగ్ పై కూడా చూపించాలన్నారు. క్యూర్ పరిధిలో పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకొని పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు సమీపంలో ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆలోచనల మేరకు రెవెన్యూ , హౌసింగ్ విభాగాల అధికారులు సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వీలైనంత త్వరితగతిన పేదలకు ఇళ్లు అందించే విధంగా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఇప్పటికే ఖరారైన స్థలాలలో పొజిషన్ తీసుకొని ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన కార్యాచరణను వేగవంతంగా రూపొందించాలి. ఇంకా కొన్ని నియోజకవర్గాలలో స్థలాలను గుర్తించి తక్షణమే ఖరారు చేయాలి. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాలకు గాను ప్రతి నియోజకవర్గంలో తొలి విడతలో 500 ఇళ్లు నిర్మిస్తున్నాం. ఈ ఇళ్లకు సంబంధించి టెండర్లను వీలైనంత త్వరలో ఖరారు చేస్తాం అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పది ఆర్డీవో, 107 తహశీల్దార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్‌కు సంబంధించి రెండు డిఐజి , నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్ 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మిస్తున్నాం. ఈ భవనాలన్నీ ఒకే డిజైన్‌లో ఉంటాయన్నారు. ఈ భవనాలన్నీ ఒకే నమూనాలో, ఆధునిక సదుపాయాలతో, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా నిర్మిస్తున్నాం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ ఆదా, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలతో సోలార్ పార్కింగ్ సదుపాయాలు కల్పిస్తాం' అని మంత్రి పొంగులేటి తెలిపారు.

ఈ సమావేశంలో హౌసింగ్ కార్యదర్శి వి.పి. గౌతమ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరు కృషి చేయాలి

- సిద్దిపేట జిల్లా జడ్జి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) జూలై 04: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిద్దిపేట జిల్లా జడ్జి సుదర్శన్ కోరారు. ఆయన శనివారం చేర్యాల కోర్టును సందర్శించిన సందర్భంగా జనగామ భార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రాజయ్య నేతృత్వంలో పలువురు న్యాయవాదులు సిద్దిపేట జడ్జిని కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం న్యాయవాదులు మొక్కలు నాటాలని సూచించారు. ఆయనను కలిసిన వారిలో జనగామ జిల్లా న్యాయవాదులు పానుగంటి శ్రీనివాస్, శ్రీరాం శ్రీనివాస్, లక్ష్మణ స్వామి, గాజుల రవీందర్, ఆర్. ఉప్పలయ్య కొయ్యడ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు నూతన భవనాన్ని పరిశీలించిన డీఎల్ఎస్ఏ చైర్మన్ నిర్మల



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జూలై 4/అక్షరం న్యూస్ –:

మందమర్రిలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నూతన కోర్టు భవనాన్ని శనివారం జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి, జిల్లా న్యాయ సేవా సంస్థ (డి.ఎల్.ఎస్. ఏ) చైర్మన్ శ్రీమతి నిర్మల సందర్శించారు. ఈ సందర్భంగా భవనంలోని వివిధ విభాగాలను పరిశీలించి, ప్రారంభానికి ముందుగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. న్యాయవాదులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య, సీనియర్ న్యాయవాదులు సందని, మేకల రాజన్న, ఆర్.ఆర్. రాములు, సత్తన్న, సదయ్య, రమణ, కిన్నెర్ల శ్రీనివాస్, రంజిత్ గౌడ్, కట్ల శ్రీనివాస్, అయిల్లా లక్ష్మణ్‌తో పాటు మందమర్రి మండలానికి చెందిన న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా మండల అధ్యక్షుడు పెసర రమేష్



హనుమకొండ/ధర్మసాగర్/జులై4/అక్షరం న్యూస్:

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని మండల అధ్యక్షుడు పెసర రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని సుస్మితా గార్డెన్ లో శనివారం కార్యకర్తల పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమింపబడ్డ పెసర రమేష్ ను నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో మండల అధ్యక్షుడుగా పనిచేసిన గుర్రపు ప్రసాద్ పార్టీ బలోపేతానికి కృషి చేశాడని వారిని కొనియాడి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కలిసి రావాలని, రానున్న రోజుల్లో ఐకమత్యంతో ప్రజా సమస్యలపై పోరాడాలని పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త తన వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో ఉచిత న్యాయ సేవలపై అవగాహన







మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జులై 4/ అక్షరం న్యూస్ –:

మందమర్రి మున్సిపాలిటీలో మెప్మా గ్రూప్ రిసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి లోక్ అదాలత్ -- ఉచిత న్యాయ సేవలు అంశంపై లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొబైల్ వ్యాన్ ద్వారా దృశ్య ప్రదర్శన (విజువల్ స్క్రీనింగ్) ఏర్పాటు చేసి, న్యాయ వ్యవస్థ, ఉచిత న్యాయ సేవలు మరియు ప్రజలకు అందుబాటులో ఉన్న చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు మున్సిపల్ కమిషనర్ టి. రాజలింగు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, మంచిర్యాల సెక్రటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎ. నిర్మల కి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీమతి ఎ. నిర్మల జడ్జి మహిళలపై జరిగే అన్యాయాలు, పోక్సో చట్టం, మాదకద్రవ్యాల (డ్రగ్స్) దుష్ప్రభావాలు, భూ వివాదాలు (ల్యాండ్ ఇష్యూస్), గృహహింస, మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, ముందస్తు జాగ్రత్తలు మరియు అవసరమైన సందర్భాల్లో ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలనే విషయాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. ప్రజలు తమ హక్కులను తెలుసుకొని, అవసరమైనప్పుడు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మంచిర్యాల అధ్యక్షులు కొత్త సత్తయ్య, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మంచిర్యాల ఎం.డి. సందాని, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.ఆర్. రాములు, శ్రీ ఎస్. సదయ్య, న్యాయవాదులు, రెవెన్యూ అధికారి పి. కృష్ణ ప్రసాద్, మేనేజర్ శ్రీమతి టి. రాజేశ్వరి, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఇన్‌చార్జి, టౌన్ మిషన్ కో–ఆర్డినేటర్ ఎ. రఘురాం, మెప్మా గ్రూప్ రిసోర్స్ పర్సన్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్

- టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్.ఐ.ఈ.ఎస్ సమన్వయకర్త రామ కళ్యాణి.

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జులై 4/ అక్షరం న్యూస్ –:

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థచే నడుపబడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం గ్రూపులలో మిగిలి ఉన్న ఖాళీలను భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ / టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఐ ఈ ఎస్ సమన్వయకర్త రామ కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని బాలుర (బెల్లంపల్లి, సిఓఈ జైపూర్, మంచిర్యాల, కాసిపేట)/ బాలికల (లక్షెట్టిపేట, చెన్నూర్, మందమర్రి, బెల్లంపల్లి) జూనియర్ కళాశాలల యందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం గ్రూపులలో అతి కొద్ది ఖాళీలను, బాలికలచే భర్తీ చేయుటకు గాను, బాలికలకు లక్షెట్టిపేట లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, బాలురకు జైపూర్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఈ నెల 6వ తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన బాలికలు ఈ నెల 6వ తేదీ ఉదయం 9 గంటలకు లక్షెట్టిపేటలో, బాలురు జైపూర్ లో తమ అర్హతలను తెలియజేసే ఒరిజినల్ సర్టిఫికెట్లు, నకలు ప్రతులతో హాజరు కావలసి ఉంటుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల

వ ం క ం



ద ర ఖా న స్తు ల

రిజిస్ట్రేషన్, మధ్యాహ్నం 1 గంట తర్వాత మెరిట్ జాబితా ప్రకటన, 2 గంటల తర్వాత కౌన్సిలింగ్ నిర్వహించి, సీట్లు కేటాయించిన జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు రాష్ట్రంలో మార్చి, 2026 నిర్వహించిన పరీక్షలలో ఒకే ప్రయత్నంలో ఎస్.ఎస్.సి./ సి.బి.ఎస్.ఈ./ ఐ.సి.ఎస్.ఈ. ఉత్తీర్ణులై ఉండాలని, 10వ తరగతిలో వచ్చిన మార్కుల ప్రాతిపదికన మెరిట్ లో, కుల ప్రాతిపదికన, అడ్మిషన్లు కల్పించడం జరుగుతుందని, అభ్యర్థులు మంచిర్యాల / ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో దరఖాస్తు చేసుకోవాలని, 10వ తరగతిలో తెలుగు మీడియంలో చదివిన విద్యార్థులు కూడా ఇంగ్లీష్ మీడియం కళాశాలలలో దరఖాస్తు చేసుకోవచ్చని, ఒరిజినల్ ఎస్.ఎస్.సి. మార్కుల మెమో ప్రతిని కౌన్సెలింగ్ సమయంలో సమర్పించాలని, అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతంలో 2 లక్షల రూపాయలు, గ్రామీణ ప్రాంతంలో 1 లక్ష 50 వేల రూపాయల లోపు ఉండాలని, ఇందుకు సంబంధించిన ఆదాయ ధృవీకరణ పత్రాన్ని జనవరి 1, 2026 న / అంతకుముందు తేదీలో తహశీల్దార్ చే జారీ చేయబడి ఉండాలని తెలిపారు. అభ్యర్థుల వయస్సు ఆగస్టు 31, 2026 నాటికి 17 సంవత్సరాలు మించకూడదని, ఎస్.సి. అభ్యర్థులకు ఒక సంవత్సరం సడలింపు ఉంటుందని, అభ్యర్థులు కేటాయించిన సంస్థలో అడ్మిషన్ పొందే సమయంలో, విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు, సంబంధిత తహశీల్దార్ జారీ చేసిన ఒరిజినల్ కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను సమర్పించాలని, 2026-27 తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల అర్హత పరీక్ష రాసినటువంటి బాల బాలికలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇదివరకు జోనల్ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారు, వివిధ కళాశాలలో దరఖాస్తు సమర్పించిన వారు కూడా స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరుకావాలని, అడ్మిషన్ పొందిన వారు మరుసటి రోజు కళాశాలలో చేరవలసి ఉంటుందని తెలిపారు. ఈ నెల 10వ తేదీ నాటికి ఒరిజినల్ సర్టిఫికెట్లు సమర్పించని యెడల అడ్మిషన్ రద్దు చేయబడుతుందని తెలిపారు.

## బాల్క సుమన్ ను విమర్శించే అర్హత నీకుందా ?

- ఎవరి చరిత్ర ఏందో పట్టణ ప్రజలకు తెలుసు.
- బిఆర్ఎస్ నాయకుల మండిపాటు.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జులై 4/ అక్షరం న్యూస్ –:

చెన్నూరు అభివృద్ధి ప్రధాత మాజీ విప్ బాల్క సుమన్ ను విమర్శించే అర్హత కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ పైడిమల్ల నర్సింగ్ కు లేదని బిఆర్ఎస్ పార్టీ ఎస్.సి సీనియర్ నాయకులు కనకం రవి, దాసరి రాజనర్సు, పల్లె నర్సింగ్ లు అన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రౌడీ షీటర్ గా ఉన్న పైడిమల్ల నర్సింగ్ రాజకీయ చరిత్ర ఏంటో పట్టణ ప్రజలకు తెలుసని మండిపడ్డారు. ఎదుటివారిని విమర్శించేటప్పుడు తమ స్థాయి తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని తన్నీరు హరీష్ రావు, నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య లను విమర్శించే నైతికత నీకెక్కడిదని వారన్నారు. బి.ఆర్.ఎస్ నేత మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సింగరేణిలో జరిగిన బొగ్గు కుంభకోణంపై ప్రశ్నిస్తే దానిపై మాట్లాడకుండా తమ నేతలపై అవాకులు చవాకులు మాట్లాడితే ఊరుకోబోమని హెచ్చరించారు. ఒక సిపిఐ తప్ప అన్ని పార్టీలకు తిరిగిన నీవు రాజకీయాలు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొని రాజకీయాలు చేయాలని లేదంటే ఎంతకైనా సిద్ధమని వారు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దాసరి అనిల్, కోడం శ్రీనివాస్, డబ్బ్యు సురేందర్, బండ రవి, గొర్రె రాజేంద్రప్రసాద్, మొహరం శ్రీనివాస్ జూల శ్రీనివాస్, సట్టు పోషం, రవివర్మ, పెరుగు వెంకటేష్ లు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జోన్‌లో పోలీస్ స్టేషన్ల పరిధిలో మార్పులు

- సమ్మక్క గద్దెల ప్రాంతం ఇక వన్ టౌన్ లోనే... వసంత్ నగర్ పోలీస్ స్టేషన్ రామగుండం పరిధిలో
- పరిపాలన సౌలభ్యం, ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం... ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్: పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో గోదావరిఖని వన్‌టౌన్, రామగుండం, బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మార్పులు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం అధికారిక గెజిట్ ఉత్తర్వులు జారీ చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు.

పరిపాలనలో సౌలభ్యం కల్పించడం, ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడం, శాంతిభద్రతల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

### మార్పులు ఇవే...

– ప్రస్తుతం గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జనగామ గ్రామం, సమ్మక్క--సారలమ్మ గద్దెలు, గోదావరి వంతెన, గంగానగర్ ప్రాంతాలను గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోకి మార్చారు.

– ప్రస్తుతం పెద్దపల్లి సర్కిల్ పరిధిలో ఉన్న బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్‌ను రామగుండం సర్కిల్ పరిధిలోకి మార్చి, గోదావరిఖని ఉపవిభాగం (సబ్‌డివిజన్) పరిధిలో చేర్చారు.

– ప్రస్తుతం అంతర్గాం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న లింగాపూర్, కుందన్‌పల్లి గ్రామాలను రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలోకి చేర్చారు. ఈ మార్పుల ద్వారా ప్రజలకు మరింత సమర్థవంతమైన, సులభమైన పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణను మరింత పటిష్ఠంగా అమలు చేయడం సాధ్యమవుతుందని పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు.

## కష్టకాలంలో అండగా నిలిచిన బాల్య మిత్రులు



రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూలై 4 (అక్షరం న్యూస్):
స్నేహం అంటే కష్టకాలంలో అండగా నిలవడమేనని రాజాపూర్ గ్రామానికి చెందిన బాల్యమిత్రులు నిరూపించారు. ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందిన గడ్డం సంపత్ కుటుంబానికి అతని 2001-02 లద్నాపూర్ లో కలిసి చదువుకున్న  చిన్ననాటి స్నేహితులు కలిసి రూ.45 వేల ఆర్థిక సహాయం అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన గడ్డం సంపత్ మృతిచెందడంతో తీవ్ర విషాదంలో ఉన్న అతని కుటుంబాన్ని ఆదుకోవాలని భావించిన బాల్యమిత్రులు ఒకతాటిపైకి వచ్చి తమకు తోచినంత మొత్తాన్ని సేకరించారు. అనంతరం సంపత్ నివాసానికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం సేకరించిన రూ.45 వేల నగదును సంపత్ భార్యకు, ఇద్దరు కుమార్తెలకు అందజేశారు. ఈ క్లిష్ట సమయంలో అధైర్యపడవద్దని, తామంతా ఎప్పటికీ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా మిత్రులు మాట్లాడుతూ, చిన్న వయసులోనే సంపత్ కన్నుమూయడం బాధాకరమని, అతనితో గడిపిన బాల్యస్మృతులు ఎప్పటికీ మరువలేమన్నారు. సంపత్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఈసంపెల్లి రమేష్, గడ్డం సంపత్ బాల్యమిత్రులు వేల్పుల తిరుపతి, గిరవేన రవి, బైరెడ్డి రాజు, మల్లెపెల్లి రాజ్‌కుమార్, లింగం స్వప్నతో పాటు ఇతర స్నేహితులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో జూలై 9న ఎన్టిపిసి సాయి సేవ సమితి లో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం

లిగోదావరిఖని:లి కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ముందుకు వచ్చింది. డా. భాస్కర్ మాడేకర్ ఉదార నేత్ర వైద్యశాల సహకారంతో ఈ నెల 9వ తేదీ గురువారం ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షుడు కోదాటి ప్రవీణ్, కార్యదర్శి ఏ సురేష్ తెలిపారు.ఎన్టీపీసీలోని సాయి సేవా సమితిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ శిబిరం జరుగుతుంది. కంటి చూపులో లోపాలున్న వారిని వైద్యులు పరీక్షిస్తారు. వారిలో కంటిలో మోతెబిందు సమస్య ఉన్న వారిని గుర్తించి, ఉచిత బస్సులో రేకుర్తిలోని ఉదార నేత్ర వైద్యశాలకు తీసుకెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేయించి తిరిగి ఇంటికి తీసుకువస్తారు.శిబిరానికి వచ్చే రోగులకు, వారి వెంట వచ్చే వారికి ఉచిత భోజనం, మందులు, కంటి అద్దాలు అందిస్తారు. రక్త పరీక్షల కోసం రేకుర్తి ఆసుపత్రిలో రెండు వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.ఆపరేషన్ చేయించుకోవడానికి వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, జార్ఫ్, స్టీలు గ్లాసు, దుప్పటి వెంట తీసుకురావాలని నిర్వాహకులు సూచించారు.ఈ శిబిరాన్ని లయన్స్ క్లబ్ జిల్లా 320జి, 2026-27 సంవత్సరం, ప్రాంతం ఆరు, మండలం మూడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. మరిన్ని వివరాలకు క్లబ్ అధ్యక్షుడు లయన్ కోదాటి ప్రవీణ్ 9701348999, కార్యదర్శి లయన్ ఎతిరాజు సురేష్ 9989125627, కోశాధికారి లయన్ రెడ్డి రవీందర్ రెడ్డి 9949862812ను సంప్రదించవచ్చు.

## కలిసికట్టుగా అభివృద్ధిపై దృష్టి సారిద్దాం

- సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు





రామగిరి (పెద్దపెల్లి జిల్లా) జులై 04 అక్షరం న్యూస్:
గ్రామాభివృద్ధిలో కలిసికట్టుగా పని చేద్దామని సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. గ్రామ అభివృద్ధికి సంబంధించి వివిధ అంశాలపై చర్చించారు. వర్షాకాలంలో పారిశుధ్యం పై దృష్టి సారించాలని ఆమె కోరారు. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. గ్రామంలో వివిధ వాడలో ఉన్న సమస్యలు తీర్చడానికి నిర్ణయించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ భద్రపు ప్రవళిక ప్రశాంత్ పంచాయతీ సెక్రటరీ గంగుల సంతోష్ వార్డు సభ్యులు కేక్కేర్ల ఉషా అశోక్, కలవేన రవి, కండే లక్ష్మీ గట్టయ్య, ఖండే సాహితీ పోచం,బత్తుల రాజమని రమేష్,జుట్టు యశోద పాల్గొన్నారు.



# సింగరేణి సంస్థను ఆదుకోవాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బిజెపి వినతి





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
:లి సింగరేణి కాలరీస్ సంస్థలో నెలకొన్న ఆర్థిక సంక్షోభం, అవినీతి ఆరోపణలు, కార్మికులు, అధికారుల సమస్యలపై కేంద్రం ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కారం చూపాలని భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి కోరారు.కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డికి రాసిన లేఖలో ఆమె సింగరేణి సంస్థ ప్రస్తుత పరిస్థితిని వివరించారు. గతంలో వేల కోట్ల ఆస్తులు, లాభాలు కలిగిన మినీ రత్న సంస్థగా పేరుగాంచిన సింగరేణి ఇప్పుడు ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేని దుస్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### బకాయిలతో ఆర్థిక ఇబ్బందులు

సింగరేణి నుంచి బొగ్గు, విద్యుత్ కొనుగోలు చేసిన రాష్ట్ర విద్యుత్ సంస్థలు ఆరు వేల కోట్ల రూపాయలకు పైగా బకాయిలు చెల్లించకపోవడంతో సంస్థ తీవ్ర ఆర్థిక
స ం క్షో బ ం లో
కూరుకుపోయిందని ఆమె పేర్కొన్నారు. దీంతో ప్రతి నెలా వేతనాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తున్నదన్నారు.

### బొగ్గు కుంభకోణంపై విచారణ కోరిక

సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు చేరకపోయినా, జరిగినట్లుగా రికార్డులు సృష్టించి లక్షల టన్నుల కొరత చూపుతున్నారని ఆరోపించారు. దీనివల్ల కోట్ల రూపాయల సుంకాలు అదనంగా చెల్లించాల్సి వస్తున్నదన్నారు. ఒడిశాలోని నైని బ్లాక్ బొగ్గు రవాణా టెండర్‌లో నిబంధనలు మార్చి ఒకరికే లబ్ధి చేకూర్చి సంస్థకు నష్టం కలిగించారని అన్నారు. ఈ రెండు అంశాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు.

### కార్మికులు, అధికారుల సమస్యలు

సింగరేణిలో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నా వారికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదని, ఉన్నత న్యాయస్థానం, ఉన్నత అధికార కమిటీ సూచనలు అమలు చేయడం లేదని తెలిపారు. కార్మికులు సమ్మె చేసినా పట్టించుకోవడం లేదన్నారు.అదేవిధంగా అధికారులకు రావాల్సిన వేతన సవరణ బకాయిలు చెల్లించకపోవడంతో వారు కూడా ఆందోళనకు దిగి జనరల్ మేనేజర్ కార్యాలయాల ముందు నిరసనలు చేస్తున్నారని వివరించారు.

### పెండింగ్ సమస్యల పరిష్కారం కోరిక

సింగరేణిలో నిలిపివేసిన వైద్య బోర్డులను తిరిగి ప్రారంభించాలని, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నిఘా శాఖ కేసులకు ఒకేసారి పరిష్కార మార్గం ప్రకటించాలని, కారుణ్య నియామకాల్లో మారుపేర్లతో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సంధ్యారాణి కోరారు.
49 శాతం వాటా కలిగిన కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని సింగరేణిని ఆదుకోవాలని, లేకుంటే లక్షల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆమె లేఖలో పేర్కొన్నారు.

## 29వ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎన్టీపీసీ డీజీఎంకు వినతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 29వ డివిజన్ అభివృద్ధి పనులకు ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరుతూ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి శనివారం ఎన్టీపీసీ హెచ్ఆర్ డీజీఎం ప్రవీణ్ చౌదరిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా లింగాపూర్ గ్రామంలోని చెరువు కట్ట నుంచి ఇందిరమ్మ కాలనీ వరకు సోలార్ వీధి దీపాలను ఏర్పాటు చేయడం, బంజేరు దొడ్డి నిర్మాణం చేపట్టడం, గ్రామంలోని అంతర్గత రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను సీఎస్ఆర్ నిధులతో చేపట్టాలని వినతిపత్రంలో కోరారు.వినతిపై సానుకూలంగా స్పందించిన డీజీఎం ప్రవీణ్ చౌదరి, సీఎస్ఆర్ నిధుల పరిధిలో ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ రజిని రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## కోర్టు డ్యూటీ పోలీసు సిబ్బందితో సమావేశం..

- కేసుల్లో నేరస్తులకుత్వరగా శిక్షలు పడేలా కృషి చేయాలి.
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్.




సూర్యాపేట టౌన్ జులై 04 (అక్షరం న్యూస్ )
జిల్లాలోని పోలీస్ స్టేషన్ల నుండి కోర్టు విధుల పర్యవేక్షణ కోసం పనిచేస్తున్న కోర్టు డ్యూటీ పోలీసు సిబ్బందికి ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు విధుల నిర్వహణకు సంబంధించి సలహాలు సూచనలు అందించారు, పనిలో నాణ్యత, పారదర్శకత ఉండాలని అని అన్నారు, పెండింగ్ ఉండకుండా పని చేయాలి, కోర్టు వారెంట్, సమన్ లు సకాలంలో అందజేయాలి, సిబ్బంది కోర్టులలో సమన్వయంగా, సమయపాలనతో పనిచేయాలని, ఎప్పటికప్పుడు కేసుల స్థితిగతులను రికార్డులలో, అంతర్జాలంలో నమోదు చేసుకోవాలని సూచించారు. బాధితులను, సాక్షులను, నిందితులను సకాలంలో కోర్టులకు ప్రవేశపెట్టి కేసులు పరిష్కారం అయ్యేలా పనిచేయాలని సూచించారు. కేసుల్లో త్వరితగతిన నేరస్తులకు శిక్షలు అమలు అయితేనే క్షేత్రస్థాయిలో నేరాలను అదుపు చేయవచ్చు అని సూచించారు. లక్ష్యంతో పని చేయాలని కోర్టు అధికారులతో ఎప్పటికప్పుడు సమాచారాన్ని  చేరవేసుకోవాలని సూచించారు.ఈ సమావేశం నందు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి రవి, ఇన్స్పెక్టర్ మగ్దూం అలీ, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, కోర్టు డ్యూటీ పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## ఎన్‌టీపీసీ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్

జ్యోతి నగర్ ఎన్టిపిసి, జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు సిద్ధమవుతున్న యువతకు ఎన్‌టీపీసీ సీఎస్ఆర్ విభాగం శుభవార్త తెలిపింది. సమీప గ్రామాల యువత కోసం ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ (ఫ్రీ కోచింగ్) కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది.
ఈ శిక్షణలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు. నాణ్యమైన శిక్షణ ద్వారా గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు కీర్తనను 9618246770 నంబర్‌లో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. పరిమిత సంఖ్యలో మాత్రమే సీట్లు అందుబాటులో ఉన్నందున, ఆసక్తి గల వారు వీలైనంత త్వరగా నమోదు చేసుకోవాలని ఎన్‌టీపీసీ సీఎస్ఆర్ విభాగం విజ్ఞప్తి చేసింది

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్
గోదావరిఖని లక్ష్మీనగర్ షాపింగ్ ఏరియాలో జరిగిన అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబానికి 15 లక్షలు నష్టపరిహారం ఇప్పించాలని మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ డిమాండ్ చేశారు.
లక్ష్మీనగర్ షాప్ లకు ఇన్స్యూరెన్స్ చేయాలని.
మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో మాట ఇచ్చిన విధంగా షాప్స్ ప్రక్కన వేసిన కరెంట్ పోల్స్ ను తీసివేయాలి-మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్. అర్ధరాత్రి షార్ట్ సర్క్యూట్ కారణంగా వాసవి కొబ్బరికాయ లు ఢ పూజా సామాగ్రి పూర్తిగా కాలిపోయింది.
. వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పడం తో పాటు 15 లక్షల నష్ట పరిహారం ఈ ప్రభుత్వం ద్వారా స్థానిక ఎమ్మెల్యే రాజ్ టాకూర్ మక్కాన్ సింగ్ ఇప్పించాలని డిమాండ్ చేశారు..
లక్ష్మీనగర్ లోని ప్రతి షాప్ కి ఇన్స్యూరెన్స్ చేయాలని కోరారు మున్సిపల్ ఎన్నికల సమయం లో హామీ ఇచ్చిన విధంగా ఇండ్ల ప్రక్కన వేసిన కరెంట్ స్తంభాలను తొలగించాలని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ని కోరారు.
ఈ కార్యక్రమంలో నడిపెల్లి మురళీధర్ రావు.నారాయణ దాసు మారుతి.కిరణ్ జి.కోడి రామ కృష్ణ లు పాల్గొన్నారు..



## మీ బూత్-మీ బాధ్యత బిఎల్ఏ ల పాత్ర అత్యంత కీలకం

- రామగుండం పట్టణ బిఎల్ఏ సమీక్ష సమావేశం లో మాజీ ఎమ్మెల్యే రామగుండం ఇంచార్జి కోరుకంటి చందర్ .



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గంలోని, 25, 26, 27, 28, 29, 30 డివిజన్ల బూత్ లెవెల్ ఏజెంట్ల (బిఎల్ఎ)ల రామగుండం పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశం శనివారం జరిగింది.

ఈ సమావేశానికి రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ హాజరై, తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఎల్ఎలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, ప్రతి అర్హులైన ఓటరు జాబితాలో పేరు ఉండేలా అప్రమత్తంగా పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి బూత్ స్థాయిలో పార్టీ నాయకులు, బిఎల్ఎలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు, బిఎల్ఎ ల పాత్ర అత్యంత కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కాంగ్రెస్ బిజెపి పార్టీ లు టిఆర్ఎస్ పార్టీ అభిమానుల ఓట్లు తొలిగించాలని కుట్ర చేస్తున్నారు కాబట్టి బీ ఎల్ ఏ లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సమావేశం లో రామగుండం పట్టణ బిఆర్ఎస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్ లకు ఐడి కార్డ్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకురాలు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి, 26వ డివిజన్ కార్పొరేటర్ బాదావత్ నర్సమ్మ--సారయ్య నాయక్, మాజీ కార్పొరేటర్ నారాయణదాసు మారుతి పార్టీ నాయకులు పాల్గొన్నారు..



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య వర్ధంతి

- అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు...




సూర్యాపేట/నేరేడుచర్ల /జులై 04 (అక్షరం న్యూస్ )

లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు ఎస్.కె. యూసుఫ్ అధ్యక్షతన జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య వర్ధంతి మరియు బ్రిటిష్ పాలనకు ఎదిరించి వీరోచితంగా పోరాడిన అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారి త్యాగాలు, సేవాభావం భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ కీర్తిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు యువత ముందుకు రావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ చైర్‌పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, బట్టు మధు, ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లయన్ సరికొప్పుల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు నీలా శ్రీనివాస్ , జీఎంటి విశ్వనాథ్, సీనియర్ సభ్యులు గుండ సత్యనారాయణ, యారవ సురేష్ బాల వెంకటేశ్వర్లు, గంధం శావయ్య, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## గోదావరిఖనిలో మహిళా పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయాలి





- రామగుండం పోలీస్ కమీషనర్ (సిపి)అంబర్ కిషోర్ ఝూ కు స్వచ్ఛంధ సంఘాల ఐక్య వేదిక వినతి

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం స్వచ్ఛంద సంస్థల ఐక్యవేదిక పక్షాన గోదావరిఖనిలో మహిళా పోలీసు స్టేషన్ ఏర్పాటు చేయాలని శనివారం రోజున సిపి అంబర్ కిషోర్ ఝూ ని స్వచ్ఛంద సంఘాల గౌరవ అధ్యక్షులు లిమద్దెల దినేష్, ఉపాధ్యక్షులు గోలివాడ చంద్రకళలి కార్యదర్శి కొంకటి రవి గౌడ్, కంది సుజాత కలిసి వినతిపత్రం సమర్పించారు.అనంతరం లిమద్దెల దినేష్ గొలివాడ చంద్రకళలి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ మరియు హోంమంత్రి మహబూబ్ అలీ గార్లను కలిసి కూడా గోదావరిఖనిలో మహిళ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని విన్నవించడం జరిగిందని, దానికి వారు సానుకులంగా స్పందించి మహిళా పోలీస్ స్టేషన్ మంజూరు చేసారని అని వివరించమన్నారు.గోదావరిఖనిలోని పాత 1వ టౌన్ పోలీస్ స్టేషన్ కు మహిళా పోలీసు స్టేషన్ భవనానికి బోర్డు కూడా ఏర్పాటు చేసారని తర్వాత దాని పనులు నిలుపుదల కావడం దురదృష్టకరం అని, అది కాస్త ప్రభుత్వం మారడంతో పెద్దపల్లి జిల్లా కేంద్రానికి తరలిపోయిందని, కావున రామగుండం పారిశ్రామిక ప్రాంతం కోల్ సిటీ కస్తా క్రైమ్ సిటీ గా కాకుండా ఉండాలి అంటే కచ్చితంగా మహిళ పోలీస్ స్టేషన్ ఏర్పాటు అత్యవసరమని వారు కోరడం జరిగిందని తెలిపారు. గోదావరిఖని ప్రాంతంలో రోజు ఎదో ఒక చోట ఎదో రకంగా మహిళలను తీవ్ర వేధింపులుకు గురైతున్నారని అత్తరింటి వేధింపులు, భర్త వేధింపులు కట్నకానుకలు, ప్రేమ పేరిట మోసాలు , లోన్ అప్స్, మరియు బ్లక్ మెయిలింగ్, సోషల్ మీడియాలలో వేధింపులకు గురి చేస్తూ కొందరు అకతాయులు ఇబ్బందులు పెడుతు రాక్షసానందం పొందుతూన్నారని, కావున మహిళల భద్రత కొరకు ఈ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోనే మహిళ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని సిపి గారికి వివరించామని దినేష్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంఘాల సభ్యులు వై. లెనిన్, మండల శ్రీనివాస్ కొండూ రామ తొ పాటు తదితరులు పాల్గొన్నారు.

## భయం వీడండి... ఫిర్యాదు చేయండి...

- మహిళల భద్రతకు అండగా రామగుండం షీ టీమ్స్: పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూలి

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా భయపడకుండా ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, మహిళలు,బాలికల భద్రతకు భరోసాగా రామగుండం షీ టీమ్స్ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిశోర్ ఝా తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళలు,బాలికల భద్రత కోసం షీ టీమ్స్ నిరంతరం సేవలందిస్తున్నాయని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు శాఖపై, షీ టీమ్స్‌పై విశ్వాసం, భరోసాతో మహిళలు, బాలికలు తమపై జరుగుతున్న వేధింపుల గురించి ధైర్యంగా ఫిర్యాదు చేసేందుకు ముందుకు వస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందన్నారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెద్దపల్లి జోన్‌లో ఒక షీ టీమ్, మంచిర్యాల జోన్‌లో రెండు షీ టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు.మహిళలు, బాలికలు, చిన్నారులను ఎవరైనా వేధించినా వెంటనే షీ టీమ్స్‌కు సమాచారం అందించాలని సూచించారు.షీ టీమ్ వాట్సాప్ నంబర్: 6303923700పెద్దపల్లి జోన్ షీ టీమ్: 8712659386మంచిర్యాల జోన్ షీ టీమ్: 8712659385అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో డయల్-100కు కూడా కాల్ చేయవచ్చని తెలిపారు. మహిళలు, బాలికలు సురక్షిత ప్రయాణం కోసం టీ-సేఫ్ (౧-హూఖీజు -- ట్రావెల్ సేఫ్) యాప్‌ను




వినియోగించుకోవాలని సూచించారు.

### జూన్--2026లో అందిన ఫిర్యాదులు

జూన్--2026 నెలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీమ్స్‌కు మొత్తం 70 ఫిర్యాదులు అందాయి.

షీ టీమ్స్ కార్యాలయాలకు నేరుగా అందిన ఫిర్యాదులు -- 20

షీ టీమ్ వాట్సాప్ ద్వారా అందిన ఫిర్యాదులు -- 07

రెడ్ హ్యాండెడ్ (ప్రత్యక్షంగా పట్టుబడిన) కేసులు -- 43

### మొత్తం 70 ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు

- ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినవి -- 06
- పెట్టీ కేసులు నమోదు చేసినవి -- 23
- కౌన్సెలింగ్ నిర్వహించినవి -- 28
- హెచ్చరించి విడిచిపెట్టినవి -- 12
- ఉపసంహరించుకున్న ఫిర్యాదులు -- 01

పెద్దపల్లి,మంచిర్యాల జోన్‌లకు చెందిన షీ టీమ్స్ బహిరంగ ప్రదేశాలు,పార్కులు, షాపింగ్ మాల్స్ తదితర ప్రాంతాల్లో డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 43 మంది వేధింపుదారులను పట్టుకున్నాయి. వారిపై పెట్టీ కేసులు నమోదు చేయడంతో పాటు,వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి హెచ్చరించారు.

### జూన్--2026లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు

- పెద్దపల్లి జిల్లా -- 32
- మంచిర్యాల జిల్లా 30

మొత్తం -- 62 అవగాహన కార్యక్రమాలు

### జూన్--2026లో నిర్వహించిన హాట్‌స్పాట్ తనిఖీలు

- పెద్దపల్లి జిల్లా -- 122
- మంచిర్యాల జిల్లా -- 170

మొత్తం -- 292 హాట్‌స్పాట్ తనిఖీలు

మహిళలు,బాలికలపై వేధింపులు,అసభ్య ప్రవర్తన,ఈవ్‌టీజింగ్ వంటి సంఘటనలను ఏమాత్రం సహించబోమని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు. బాధితులు నిర్భయంగా షీ టీమ్స్‌ను సంప్రదించాలని, ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





- రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం త్వరలో ప్రారంభం

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: రామగుండం నియోజకవర్గంలోని గురుకుల పాఠశాల పక్కన 26 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థ నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.శుక్రవారం రాష్ట్ర ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏఈ నరేశ్, ఎంవీఆర్ కన్స్ట్రక్షన్స్ సీఈవో విజయ్ కుమార్, సీనియర్ ఇంజినీర్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి నిర్మాణ ప్రణాళికలను వివరించారు. అనంతరం శనివారం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అధికారులతో కలిసి స్కూల్ నిర్మాణం చేపట్టనున్న స్థలాన్ని పరిశీలించి, పనుల పురోగతిపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆధునిక సౌకర్యాలతో ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందులో విశాలమైన తరగతి గదులు, అత్యాధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయం, క్రీడా మైదానాలు, బాలురు--బాలికలకు ప్రత్యేక సీనియర్, జూనియర్ హాస్టళ్లు, సిబ్బంది నివాస గృహాలు, పేరెంట్స్ వెయిటింగ్ హాల్స్‌తో పాటు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు చెప్పారు.ఈ ప్రాజెక్టు పనులను త్వరలోనే ప్రారంభించి 18 నెలల్లో పూర్తి చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ విద్యాసంస్థ ద్వారా రామగుండం నియోజకవర్గ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యుత్తమ వసతి, శిక్షణ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.అదేవిధంగా, ఎన్టీపీసీ సంస్థ తన సీఎస్ఆర్ నిధులను రామగుండం నియోజకవర్గ పరిధిలోనే ఖర్చు చేసి, ఈ ప్రాంత విద్య, మౌలిక వసతులు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు మరింత సహకారం అందించాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.



## నగరపాలక సంస్థ కార్యాలయంలో రోశయ్య జయంతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి జులై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ మహంకాళి స్వామి , డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య ఆయన సేవలు స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు , రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , సెక్రెటరీ మహేశ్వర్ రెడ్డి , ఎ ఇ . మీర్ , టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ మెప్మా టి ఎం సి మౌనిక , నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు

## ముస్తాబాద్ లో ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -04(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల శ్రీ కృష్ణ యాదవ కురుమ సంఘము ఆధ్వర్యంలో శనివారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ వద్ద తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడు తు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా విష్ణూర్ దేశ్ముఖ్ పై పోరాడిన విప్లవ వీరుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భాగంగా కొందరి చేతిలో కేంద్రీకృతమైన వేలాది ఎకరాల భూమిని వారి కబంధాల నుంచి విముక్తి కలిగించి పేదలకు పంచిన పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని ఆయన ఘన కీర్తిని కొనియాడారు నేటితరం దొడ్డి కొమురయ్య అనుసరించిన విధానాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఎంతో ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో

చెవుల మల్లేష్, కోడె శ్రీనివాస్,నల్ల నర్సయ్య,గూడూరు భరత్, మెంగని మనోహర్, శీలం స్వామి,పుల్లూరు రవి, నరేష్, యాదగిరి, కంచం నర్సిములు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విప్ ను కలసిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ‘గజ్జెల ‘



రాజన్న సిరిసిల్ల /జులై -04(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల నూతన కాంగ్రెస్ అధ్యక్షులు గా మండల కేంద్రానికి చెందిన గజ్జెల రాజు నియామకం కావడం తో శనివారం, పార్టీ శ్రేణుల తో కలసి వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి,రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్,లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందచేసి శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా చేస్తూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తానని అన్నారు కేవలం యువకులను ప్రోత్సహించేది కాంగ్రెస్ పార్టీ నేనని ఈ నియామకంతో మరొకసారి రుజువు చేశారన్నారు. వి రితోపాటు ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజి రెడ్డి , నామాపూర్ గ్రామ సర్పంచ్ మాదాస్ అనిల్ ,ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు తాళ్ల విజయ రెడ్డి మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరుట్ల మహేష్ రెడ్డి , రంజాని నరేష్ , ఎన్ ఎస్ యూ ఐ నాయకుల మీడిదొడ్డి భాను కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గోవర్ధన్ నాయక్ వెంకటరావుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రాజిరెడ్డి,సోషల్ మీడియా ఇంచార్జ్ వంశీ గౌడ్.తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: గోదావరిఖని అశోక్ నగర్‌లోని బాలికల ప్రభుత్వ పాఠశాలను శనివారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సందర్శించారు. ప్రిన్సిపల్ ఉపాధ్యాయ సిబ్బంది పుష్పగుచ్చం ఇచ్చి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజన పథకం అమలు, విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి వారి చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా మరింత కృషి చేయాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి అవసరమైన సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెరగడంతో పాటు విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ కార్పొరేటర్లు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# మహిళలు సాధికారత వైపు అడుగులు వేయాలి





- నిరక్ష్యరాస్యతను రూపు మాపాలి.
- వయోజన విద్యాశాఖ రాష్ట్ర సంచాలకులు ఏ శ్రీనివాస్ రెడ్డి.

మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ జులై 4/ అక్షరం న్యూస్ -

మహిళలు మహిళా సాధికారత వైపు అడుగులేయాలని వయోజన విద్యాశాఖ రాష్ట్ర సంచాలకులు ఏ శ్రీనివాసరెడ్డి అన్నారు. వయోజన విద్యాశాఖ జిల్లా ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల సఖి వారి సహకారంతో వంద రోజుల్లో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న శిక్షకులకు కుట్టు శిక్షణ పరీక్షను శనివారం స్థానిక సి ఈ ఆర్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం సభా కార్యక్రమాలు ఆయన మాట్లాడుతూ మహిళలు కొట్టు శిక్షణ నైపుణ్యాలను పెంచుకొని పూర్తిస్థాయిలో వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు. మహిళలు చదువు నిర్లక్ష్యం చేయరాదని మధ్యలో మానేసిన చదువుకునేందుకు ఓపెన్ 10వ తరగతి ఓపెన్ ఇంటర్ ఓపెన్ డిగ్రీ లు పూర్తి చేసేందుకు ప్రయత్నించాలని ఆయన కోరారు. చదువుకున్న మహిళలు చదువురాని వారికి స్వచ్ఛందంగా విద్యను నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. అనంతరం పరీక్ష పత్రాలను విడుదల చేసారు. వయోజన విద్యాశాఖ నిజామాబాద్ జిల్లా డైరెక్టర్ పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో జిల్లా కలెక్టర్ మరియు అధికారుల సహకారంతో ఈ శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు 100 రోజులు విజయవంతంగా నడిచాయని వారు పేర్కొన్నారు. మహిళలను సాధికారత వైపు మళ్లించేందుకు కుట్టు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. మహిళల్లో నైపుణ్యాలను పెంపొందించేకునేందుకు శిక్షణ కార్యక్రమాలను వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నామని మంచిర్యాల ప్రాజెక్టు ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమానికి సఖి క్లబ్ అడ్మినిస్ట్రేటర్, డిఆర్పి బండ శాంకరి, సుమన్ లు అధ్యక్షత వహించగా కుట్టు శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, ఆర్గనైజర్ ఉప్పులేటి నరేష్, శిక్షకురాలు ఉప్పులేటి శారద తదితరులు పాల్గొన్నారు.





### ఇంటింటికీ ఓటరు జాబితా సవరణ

# దరఖాస్తుల పంపిణీపై ప్రత్యేక తనిఖీ..

- **మండలంలోనిబీఎల్‌వోల పనితీరును పరిశీలించిన సూపర్వైజర్ శ్రీధర్..**

హనుమకొండ జిల్లా/

భీమదేవరపల్లి/జూలై 4/అక్షరం న్యూస్:-

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొప్పూరు, విశ్వనాథ కాలనీ, మణిక్యపూర్, గాంధీనగర్ గ్రామాల్లో శనివారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని బీఎల్‌వోల సూపర్వైజర్ బి. శ్రీధర్ క్షుణ్ణంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఓటరు జాబితా సవరణకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించి. విధి నిర్వహణలో పాటించాల్సిన అంశాలపై పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఫారాలు అందేలా చర్యలు తీసుకోవాలని కొత్త ఓటర్ల నమోదు వివరాల చిరునామా మార్పు పేర్ల తొలగింపు వంటి దరఖాస్తులను నిబంధనల ప్రకారం స్వీకరించాలని సూచించారు.



ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా తప్పులు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత బీఎల్‌వోలపై ఉందని పేర్కొన్నారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఒక్క ఓటరు కూడా నమోదు కాకుండా మిగలకుండా చూడాలని ఆదేశించారు.

ఈ తనిఖీల ద్వారా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## తోర్నల్ లో ఘనంగాఅన్నదానం కార్యక్రమం



సంగారెడ్డి జిల్లా/ మనూర్/జులై 4/ అక్షరం న్యూస్ :మనూర్ మండల పరిధిలోని? తోర్న ల్ గ్రామంలోనిహనుమాన్ మందిరంలోమా జీ గ్రామ సర్పంచ్ శివలింగప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా భక్తిశ్రద్ధల తో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పెద్దసంఖ్యలోపాల్గొని స్వా మివారి ప్రసాదాన్ని స్వీకరించారు. అనంత రం గ్రామ మాజీ సర్పంచ్ శివలింగప్ప కు టుంబాన్ని గ్రామస్తులు శాలువాతో ఘనం గా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కుల మతాలకతీతంగా గ్రామస్తులు, మనూర్ మండల బిజెపి అధ్యక్షుడు పి నిజానంద్ రెడ్డి పాటిల్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ద త్తారెడ్డి పాటిల్,మాజీ సర్పంచ్ మైమల్ సం గారెడ్డి, ఆర్.రమేష్ కుమార్ జి. వైద్యనాథ్ ఆర్. సంగయ్య, కాశీనాథ్, మాజీ ఉపస ర్పంచ్ మోసిన్ తదితరులు గ్రామస్తులు పె ద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య ఆశయాలను సాధించడమే నిజమైన నివాళి

- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ బీర్ల అయిలయ్య.



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 04 / : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన స్మారక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం నిర్వహించిన సభలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరవీరుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. రైతులు, పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. దొడ్డి కొమురయ్య ఆశయాలు సమాజానికి నేటికీ మార్గదర్శకాలని, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన త్యాగస్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయాలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, వివిధ సామాజిక సంస్థల ప్రతినిధులు, అధికారులు, దొడ్డి కొమురయ్య అభిమానులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు.

## ఏరియా ఆసుపత్రిని సందర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 04 / : శనివారం రోజు భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని, ఏరియా ఆసుపత్రి లో చెత్త పేరుకు పోయిందని కంప్లైంట్ రాగానే వెంటనే స్పందించి చైర్ పర్సన్ శ్రీమతి తంగళ్ళపల్లి శ్రీవాణి రవి కుమార్ సంబందిత అధికారులతో క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించి వెంటనే చెత్త ను తొలగించుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరగింది. అదే విధంగా ప్రతి రోజు ఆసుపత్రి నుండి చెత్తను సేకరించాలని ఆదేశాలు జారీ చేసారు.ఇట్టి కార్యక్రమములో శ్రీయుత మున్సిపల్ కమిషనర్ శ్రీ చంద్ర ప్రకాష్ రెడ్డి గారు, శానిటరి ఇన్స్ పెక్టర్, జవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# బెల్ట్ షాపులు బంద్ చేయండి యువత గ్రామస్తులు పోరు..



- గ్రామంలో మద్యం విక్రయాలకు చెక్ పెట్టండి..
- సర్పంచ్‌కు వినతిపత్రం అందజేసిన యువకులు, గ్రామస్తులు..

హనుమకొండ జిల్లా/ భీమదేవరపల్లి/జూలై 4/అక్షరం న్యూస్:–

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్, మంగళపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని కోరుతూ గ్రామ యువకులు గ్రామస్తులు శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ డప్పు శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు.గ్రామాల్లో బెల్ట్ షాపుల కారణంగా యువత మద్యానికి బానిసవుతోందని కుటుంబాల్లో ఆర్థిక సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్యం యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గ్రామపంచాయతీలో ప్రత్యేక తీర్మానం చేసి బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధించేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ డప్పు శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అభిప్రాయాలను సంబంధిత అంశాలను సమగ్రంగా పరిశీలించి గ్రామ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.



గ్రామంలో అక్రమ మద్యం విక్రయాలను అరికట్టి ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలని గ్రామస్తులు, యువకులు ప్రభుత్వాన్ని కూడా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని డిపోల బస్సులు ఆపాలని రహీంఖాన్ పేట బస్టాప్ వద్ద ధర్నా

- ఎక్స్ప్రెస్, డిలక్స్, రాజధాని తదితర అన్ని రకాల బస్సులు ఆపాలి.
- ఆయా డిపో మేనేజర్లతో చరవాణిలో సమస్యను వివరించి న ఎస్సై లక్ష్మీనారాయణ.



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 04 / : ఆత్మకూరు(ఎం)మండలం రహీంఖాన్ పేట గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి ఆధ్వర్యంలో రహీంఖాన్ పేట స్టేజి వద్ద అన్ని డిపోల బస్సులు ఆపాలని, ఎక్స్ప్రెస్ మరియు డీలక్స్, రాజధాని, గరుడ, బస్సులను ఆపాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సుమారు పది గ్రామాలకు కూడలిగా ఉన్న రహీంఖాన్ పేట గ్రామం బస్టాప్ వద్ద బస్సులు ఆగక పోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారనీ, రహీంఖాన్ పేట స్టేజీనీ ఎస్సార్ లో నమోదు చేసి అన్ని బస్సులు ఆపాలని డిమాండ్ చేశారు. గతంలో పలుమార్లు డిపో మేనేజర్ మరియు మంత్రులు ఎమ్మెల్యేలకు విన్నవించుకున్న కూడా స్పందన లేదన్నారు. కరోనా ముందు నడిపిన బస్సులన్నీ పునరుద్ధరణ చేసి యధావిధిగా నడపాలని అన్నారు. ఈ ఆందోళనలో ఎస్ఐ లక్ష్మీనారాయణ ప్రత్యేక చొరవ తీసుకొని తొరూరు, యాదగిరిగుట్ట, సూర్యాపేట డిపో మేనేజర్లతో ఫోన్లో మాట్లాడి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, రాష్ట్ర చేనేత సంఘం ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనరసయ్య, సిపిఐ మండల్ కార్యదర్శి మారుపాక వెంకటేష్, సహాయ కార్యదర్శి ఎండీ నయీమ్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కూరేళ్ల మచ్చగిరి ఈ కార్యక్రమానికి మద్దతుగా రహీంఖాన్ పేట సర్పంచ్ సుధాగాని కళావతి లింగయ్య, కూరెళ్ల సర్పంచ్ గడ్డం ముత్తమ్మ, తుక్కాపురం సర్పంచ్ సంగపాక శ్రీవాణి మహేష్, పుల్లాయగూడెం సర్పంచ్ నర్రాముల రామలింగయ్య యాదవ్, రాఘువాపురం సర్పంచ్ ఎరుకల యతీశ్వర్ గౌడ్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కలువల నరసయ్య, మారుపాక అంజయ్య, జక్క దయాకర్ రెడ్డి కూరెళ్ల ఉప సర్పంచ్ అనుమతుల రమేష్ పుల్లాయగూడెం ఉపసర్పంచ్ తండా రమేష్, తాళ్లపల్లి నర్సయ్య, సోమన బోయిన నరసింహ, మారుపాక యాదయ్య, బత్తిని లింగయ్య, మజ్జిగ నరసయ్య, వీరితోపాటు రహీంఖాన్ పేట, కూరెళ్ల, పుల్లాయగూడెం రాఘవపురం, తుక్కాపురం గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అమ్మడం నేరం

- ఎవరైనా కొన్న కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన జిల్లా కార్యదర్శి అబిద్ అలీ



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 04 / : రేషన్ షాపులో ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షరీఫ్ తీసుకొని స్వయంగా వండి తిని చాలా బాగుంది అని చెప్పడం జరిగింది. మరియు ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యం వలన పేదలు చాలా మంది తీసుకెళ్లి కడుపు నింపుకొని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారు. ఈ బియ్యం తినడం వలన బిపి. వాపు. తిమ్మిర్లు. థైరాడ్.. నొప్పులు.ఇవన్నీ మటుమాయం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## తాజ్ పూర్ గ్రామంలో ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా/ అక్షరం న్యూస్/ యాదగిరిగుట్ట / జూలై 04 / : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో కురుమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మరియు ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, వివిధ కుల సంఘాల నాయకులు,గ్రామ యువత మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీగా శంకర్‌పల్లి మాజీ ఎంపీటీసీ ఎండి జైనుల్లావుద్దీన్ (ఎజాస్)



రంగారెడ్డి జిల్లా : శంకర్‌పల్లి: జూలై 4 : (అక్షరం న్యూస్ ): రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీగా నియమితులైన శంకర్‌పల్లి మాజీ ఎంపీటీసీ ఎండి జైనుల్లావుద్దీన్ (ఎజాస్) చేవెళ్ళ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి పామెన భీమ్ భరత్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ లను శనివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ఎజాస్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎజాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి కట్టబెట్టిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు కృష్ణారెడ్డి, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి



జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) జూలై, 04: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తినీ అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆయన చిత్రపటానికి సిపిఎం మండల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ భూస్వాముల ఆగడాలను అడ్డుకొని వారి గూండాల తూటాలకు అసువులుబాసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. కార్య క్రమంలో కడారి ఐలయ్య, కాసాని పుల్లయ్య, శాగ యాదగిరి, ఇంజ వెంకటస్వామి. నామాల యాదగిరి, కడారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు భూమి సునీల్ రెడ్డికి ఘనంగా సన్మానం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్ )జులై 04 :

రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు భూమి సునీల్ రెడ్డి మండలంలోని శ్రీమన్నారాయణపురం పర్యటించిఅనంతరం కన్నాయపల్లి గ్రామానికి చేరుకోగా కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు లోనే శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో రైతులు, గ్రామస్థులు కలిసి ఘనంగా సన్మానించారు.

ఈసందర్భంగా రైతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, రైతుల సమస్యల పరిష్కారానికి భూమి సునీల్ రెడ్డికృషి చేయాలని గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## 'సర్ ను సక్రమంగా నిర్వహించడంలో బీఎల్ ఏలు కీలక పాత్ర పోషించాలి

- గ్రంథాలయ చైర్మన్ రాంబాబు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూలై 04 : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ను సక్రమంగా నిర్వహించడంలో బూత్ లెవెల్ ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండలంలోని నిడిగొండ, మంగలిబండతండా, మండేలగూడెం గ్రామాలలో బిఎల్ఎలతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ 'సర్' కో-ఆర్డినేటర్ లింగాల జగదీష్ చందర్ రెడ్డితో కలిసి మారజోడు రాంబాబు సర్ పై అవగాహన కల్పించడానికి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటరు జాబితాను సమగ్రంగా పరిశీలించి అర్హులైన ప్రతి పౌరుని పేరు జాబితాలో నమోదు చేయాలని అన్నారుకార్యక్రమంలో నిడిగొండ, మండేలగూడెం సర్పంచ్లు బొమ్మ వీరస్వామి, డ్యాగల రాజశేఖర్, శౌ రెడ్డి నాయకులు లింగాజీ, బొనాసి కొంరయ్య, గాదె మహేందర్ రెడ్డి, కొలిపాక రాజ్ కుమార్, బిర్రు రామాం జనేయులు, చేవెళ్లి వీరస్వామి, జీడికంటి రాజ్ కు మార్ తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో ఘనంగా వంగవీటి జయంతి వేడుకలు..





- **పట్టణంలో భారీ బైకు ర్యాలీ చేపట్టిన యువత..**

ఖమ్మం జిల్లా / ఖమ్మం టౌన్ / జూలై 4 / అక్షరం న్యూస్ -:

ఖమ్మం జిల్లా కేంద్రంలో వంగవీటి మోహన రంగా 79వ జయంతి వేడుకలను మున్నూరు కాపు సంఘం యూత్ ఘనంగా నిర్వహించారు..మున్నూరుకాపు సంఘం యూత్ అధ్యక్షుడు తోట రమేష్ కుమార్ పిలుపు మేరకు యూత్ భారీగా ఎంబి గార్డెన్ వద్దకు చేరుకున్నారు.. మున్నూరుకాపు సంఘం జిల్లా నాయకులు జెండా ఊపి బైకు ర్యాలీని ప్రారంభించారు.. వంగవీటి మెహన రంగా చిత్రపటాలు జెండాలతో యువత బైకులపై కాల్వోడ్డు మీదుగా గాంధీచౌక్, గ్రెయిన్ మార్కెట్ రోడ్, బోస్ బొమ్మ ప్రాంతం మీదుగా శ్రీనివాస నగర్, చర్చికౌంపౌండ్ నుండి జెడ్పి సెంటర్ మీదుగా ఇల్లందు క్రాస్ రోడ్ గట్టయ్య సెంటర్ నుండి బైపాస్ రోడ్డుమీదుగా ఏంబి గార్డెన్ వరకు భారీ బైకు ర్యాలీ నిరహించారు..అనంతరం ఏంబి గార్డెన్ లో వంగవీటి మోహన రంగా చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి అభిమానుల సందోహం మధ్య కేకే కట్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం, రాష్ట్ర జిల్లా నేతలు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మీ విజయవాడ కేంద్రంగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశాడని వారు కొనియాడారు.. అట్టడుగున్న వర్గాల కోసం గూడు నిర్మించేందుకు ఆమరణ నిరాహార దీక్ష చేపడితే ఆనాటి పాలకులు ఆయనను అంతం చేశారు.. కానీ ఆయన ఆశయ సాధన మాత్రం అంతం చేయలేక పోయారు.. వంగవీటి మోహన రంగా చూపిన బాటనే నేటికీ వారి ఆశయ సాధన కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో యువత పెద్ద ఎత్తున జయంతి వర్ధంతి వేడుకలు నిర్వహిస్తూ ప్రజా సమస్యలపై నిత్యం గలమెత్తుతూనే ఉన్నామని వారు తెలిపారు.. వంగవీటి మోహన రంగా ఆశయ సాధన కోసం మున్నూరు కాపు కులస్తులు ఎల్లప్పుడూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని నేతలు స్పష్టం చేశారు.. బైక్ ర్యాలీ అన్నదాన కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు పొదిల రవికుమార్ కొత్త సీతారాములు, ఆకుల గాంధీ, శీలంశెట్టి వీరభద్రం, తోట రామారావు, ఆర్ జె సి కృష్ణ,పసుపులేటి దేవేందర్,మదూరి పూర్ణ, పగడాల కిషోర్, సోదా నరసింహారావు, హారిక నాయుడు, ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షులు తోట రమేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్, సుంకర చిరంజీవి,పాల్వంచ రాజేష్, రాపర్తి రాజా, దినేష్ నాయుడు,నానాభాల హరీష్, ఆకుల వినయ్, గణేష్ నాయుడు, గుణా, శాసనాలా సాయి రాం, అన్వేష్ నాయుడు, పారా ఉదయ్ కిరణ్ నాయకులు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# భూ చట్టాలపై రైతులు అవగాహన పెంపొందించుకోవాలి





- **రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)జూలై 04: ప్రస్తుత సమాజంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రైతులు భూ చట్టాలపై మరింత అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ అన్నారు. మండలం లోని శ్రీమన్నారయణపురం గ్రామంలో శనివారం జరిగిన ఏరువాక కార్యక్రమంలో భాగంగా 'లా' విద్యార్థులు, న్యాయవాద లతో' పొలం బాట' నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జీపీ కార్యాలయం వద్దజరిగిన కార్యక్రమానికి సర్పంచ్ తూడి వెంకటేష్ అధ్యక్షతవహించగా, భూ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన విదానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూమి సునీల్ మాట్లాడుతూ 120 భూ చట్టాలు, 65 వ్యవసాయ చట్టాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 30 వేల మంది లా విద్యార్థులున్నారని. ప్రతి లా విద్యార్థి నెలలో ఒక రోజు గ్రామాలను సందర్శించి పొలం బాట పట్టాలని కోరారు. 2016 నుంచి 2020 వరకు సాదాబైనామాలో 12.26లక్షల దరఖాసు లకు గాను 6.50 లక్షల మందికి పట్టాలు అందయన్నారు. భూమి విక్రయించిన రైతు అఫిడవిట్ అవసరం లేకుండా చట్టం వచ్చిందన్నారు. భూభారతి రెవెన్యూ సదస్సుల నుంచి వచ్చిన 9 లక్షల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయన్నారు. నాణ్యమైన విత్తన రైతు హక్కు అని, నాణ్యత లేని విత్తనాలతో నష్టం జరిగితే పరిహారం పొందేందుకు నాలుగు విత్తన చట్టాలన్నాయని, త్వరలో మరో చట్టం కుడా అమలులోకి రానుందని తెలిపారు. పంట చేతికి వచ్చే వరకు కొనుగోలు రశీదులను భద్రపర కోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి, న్యాయాధికారి శ్రీదేవి, మండల వ్యవసాయాధికారి కరుణాకర్ రెడ్డి. ఎఈవో కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసును ఛేదించిన రామగుండం పోలీసులు,

# తల్లి, కుమారుడిని కుటుంబ సభ్యులకు అప్పగింత



జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామగుండం పోలీస్ స్టేషన్ పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఓ మిస్సింగ్ కేసును విజయవంతంగా ఛేదించి,రెండేళ్లుగా కనిపించకుండా ఉన్న తల్లి,కుమారుడిని గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.భరత్‌నగర్‌కు చెందిన చెట్టి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఆయన భార్య చెట్టి సంధ్య,12 ఏళ్ల కుమారుడు, 2024 మార్చి 8న ఇంటి నుంచి వెళ్లిపోయి కనిపించకపోవడంతో రామగుండం పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు.

కేసు నమోదు అనంతరం హెడ్ కానిస్టేబుల్ బానయ్య, పోలీస్ కానిస్టేబుల్ అశోక్ కేసును ప్రత్యేకంగా పరిశీలిస్తూ బంధువులు, స్నేహితులు, వరిచయంన్తులను విచారించారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ఫోన్ కాల్ వివరాలు, ఇతర ఆధారాలను విశ్లేషించారు. ఈ క్రమంలో వారు నెల్లూరులో ఉన్నట్లు గుర్తించి,అక్కడి నుంచి వారిని సురక్షితంగా తీసుకువచ్చారు.

ఈ రోజు గోదావరిఖనిలో ఏసీపీ ఎం.రమేష్, రామగుండం సీఐ కృష్ణ,ఎస్ఐ సంధ్యారాణి సమక్షంలో తల్లి, కుమారుడిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా మిస్సింగ్ కేసును చాకచక్యంగా ఛేదించి,తల్లి, కుమారుడి ఆచూకీ కనుగొన్న హెడ్ కానిస్టేబుల్ బానయ్య, పోలీస్ కానిస్టేబుల్ అశోక్‌లను ఏసీపీ ఎం. రమేష్ అభినందించి, వారి విధి నిర్వహణలో చూపిన చొరవను ప్రశంసించారు.

# దక్షిణ భారతదేశ ఇంధన భద్రతలో సింగరేణి కీలక పాత్ర పోషించాలి






**•10--15 ఏళ్ల దీర్ఘకాలిక కార్యాచరణతో ముందుకు సాగాలి**

**•హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణిపై ప్రత్యేక సమీక్షలో కేంద్ర బొగ్గు,**

**•గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి**

జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

దక్షిణ భారతదేశంలో ఏకైక ప్రధాన బొగ్గు ఉత్పత్తి సంస్థగా ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రానున్న రోజుల్లో తన సేవలను మరింత విస్తృత పరచాలని,

కొత్త గనులు సాధించి పెరుగుతున్న దేశ ఇంధన అవసరాలకు తోడ్పాటును అందించాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్లోని సింగరేణి భవన్లో ఆయన సింగరేణి సంస్థ పనితీరు, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి గనుల ఉత్పత్తి, రవాణా, ఓవర్ బారదేన తొలగింపునకు సంబంధించిన వివరాలను కొత్త గనులు వాటి ఉత్పత్తి వివరాలు, అనుమతుల స్థితిగతులపై గనుల వారీగా కూలంకశంగా సమీక్షించారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి పెంచడం కోసం అవసరమైన కొత్త బ్లాక్ల ను బొగ్గు శాఖ నిర్వహించే వేలం పాటలో పాల్గొని సాధించాలని సూచించారు.

దేశంలో విద్యుత్ అవసరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో రానున్న 10 నుంచి 15 సంవత్సరాలకు అనుగుణంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆదేశించారు. దేశ ఇంధన రంగంలో ఇంకా సుదీర్ఘ కాలం బొగ్గు కీలక పాత్ర పోషించనున్నదని కనుక బొగ్గు ఉత్పత్తిని గణనీయంగా పెంచడంపై దృష్టి సారించాలని, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గిస్తూ, పని సామర్థ్యాన్ని మరింతగా పెంచే చర్యలు చేపట్టాలని సూచించారు. సంస్థ వాణిజ్యపరమైన విజయాలకే పరిమితం కాకుండా దేశ భవిష్యత్ ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక వ్యూహాలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.

నేటి పోటీ మార్కెట్ లో ప్రభుత్వ సంస్థలు నిలబడాలంటే నాణ్యతా ప్రమాణాలు పెంచుకోవడంతోపాటు ప్రతీ ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కనుక కార్మికులకు సంస్థ స్థితిగతులపైన సరైన అవగాహన కలిగించడానికి కృషి చేయాలన్నారు. కంపెనీ అభివృద్ధికి, సంస్కరణల అమలుకు ఒక ప్రత్యేక కమిటీని నియమించుకోవాలన్నారు. సమష్టిగా సింగరేణి అభివృద్ధిలో పాలుపంచుకోవాలని. సంస్థ అభివృద్ధికి తాము పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

### బొగ్గు గ్యాసిఫికేషన్పై దృష్టి సారించాలి

దేశంలో కోల్ గ్యాసిఫికేషన్కు విస్తృత అవకాశాలు ఉన్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. దక్షిణ భారత దేశంలో ఉన్న ఏకైన ప్రభుత్వ రంగ బొగ్గు సంస్థగా ప్రారంభ దశలో చిన్న స్థాయిలో అయినా కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టు చేపట్టడంపై దృష్టి సారించాలని సూచించారు.

ముఖ్యంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న ఫెర్టిలైజర్స్ తదితర పరిశ్రమలను దృష్టిలో ఉంచుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవటానికి కోల్ గ్యాసిఫికేషన్ కు పూనుకోవాలన్నారు.

ఎల్నినో ప్రభావానికి ముందస్తు ప్రణాళిక అవసరం

ప్రపంచ వ్యాప్తంగా మరియు భారత దేశంలో ఎల్ నినో ప్రభావం తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో వ్యవసాయ, ఇతర పారిశ్రామిక రంగాల్లో విద్యుత్ వినియోగం తీవ్రంగా పెరిగే అవకాశం ఉన్నందున విద్యుత్ ఉత్పాదనకు తగినంత బొగ్గు అందించడానికి కోలిండియా తోపాటు సింగరేణి కూడా సంసిద్ధంగా ఉండాలని శ్రీ జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న రోజుల్లో విద్యుత్ అవసరాలు పెరగనున్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి, సరఫరా వ్యవస్థలను ముందుగానే బలోపేతం చేసి విద్యుత్ ఉత్పత్తికి నిరంతర ఇంధన సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

బొగ్గు ఉత్పత్తి పెంపుకు అనుగుణంగా రవాణా వ్యవస్థను కూడా బలోపేతం చేయాలని మంత్రి ఆదేశించారు. రవాణా కాంట్రాక్టులను అత్యంత వేగంగా ఖరారు చేసి అమలు చేయడం ద్వారా అదనపు ఉత్పత్తి సకాలంలో వినియోగదారులకు చేరేలా చూడాలని సూచించారు.

### ఉద్యోగులే సంస్థ బలం

సింగరేణి అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. సంస్థ భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల్లో ఉద్యోగులను భాగస్వాములుగా చేసుకుని వారి విశ్వాసాన్ని మరింత పెంపొందించాలని సూచించారు. ప్రతీ ఉద్యోగి సంస్థ విజయాన్ని తన విజయంగా భావించేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ సమావేశంలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి సమావేశానికి ఆహ్వానం పలుకుతూ సింగరేణి లో బొగ్గు ఉత్పత్తి, రవాణా, ప్రస్తుత సవాళ్లను వివరించారు. కొత్త ప్రాజెక్టులను ప్రారంభించడంలో ఎదురవుతున్న పలు సవాళ్లను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా సింగరేణికి సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్ప్రైజెస్ స్టేటస్

తొలగించడం వల్ల అటవీ భూ సేకరణ విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ అంశంపై అతి త్వరలోనే సానుకూల నిర్ణయం వచ్చేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు గనిలో ఉత్పత్తి అవుతున్న బొగ్గు రవాణా విషయంలో ఉన్న సమస్యలను తొలగించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడతామని ఆయన హామీ ఇచ్చారు.

సమావేశంలో కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, సంయుక్త కార్యదర్శి సంజీవ్ కుమార్ కస్సి, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రైవేట్ సెక్రటరీ పంకజ్ జైన్, బొగ్గు శాఖ సలహాదారులు శ్రీ వీరా రెడ్డి, సింగరేణి డైరెక్టర్లు ఎల్ వి సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, ఎం.తిరుమలరావు, ఈడీ(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న,

జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గాదె మహేందర్ రెడ్డి



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), జూలై 04 :మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గాదె మహేందర్ రెడ్డిని నియమిస్తూ టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గాదె మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తనపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయ డానికి అంకిత భావంతో పని చేస్తానని అన్నారు. నియమకానికి సహకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో అధికారుల ఆందోళన

**•సింగరేణి అధికారులకు బకాయిలు వెంటనే చెల్లించాలి**

**• మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**




రామగిరి, పెద్దపల్లి జిల్లా, జూలై 4 (అక్షరం న్యూస్):

సింగరేణి అధికారులకు రావలసిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, అర్జీ త్రీ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆర్జీ-3 ప్రాంతంలో అధికారుల సంఘం చేపట్టిన 6వ రోజు రిలే నిరాహార దీక్షలకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్), బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి 137 ఏళ్ల చరిత్రలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అధికారులు రిలే దీక్షలకు దిగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, భద్రత వంటి కీలక రంగాల్లో ముందుండి సేవలందిస్తున్న అధికారులను ఈ పరిస్థితికి నెట్టడం ప్రభుత్వ వైఫల్యమని విమర్శించారు. పది సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన పే రివిజన్ ఆలస్యం కావడంతో పాటు, రెండేళ్లుగా పెండింగ్లో ఉన్న పీఆర్పీ బకాయిలు ఇప్పటికీ చెల్లించకపోవడం అధికారుల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైందన్నారు. పలుమార్లు యాజమాన్యం, ప్రభుత్వానికి వినతులు సమర్పించినప్పటికీ స్పందన లేకపోవడం విచారకరమని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పే రివిజన్, పీఆర్పీ వంటి అంశాలు సకాలంలో అమలయ్యేవని, ప్రస్తుతం అధికారులను ఆందోళనలకు దిగే పరిస్థితి రావడం కంపెనీ అభివృద్ధికి ఏమాత్రం మంచిది కాదన్నారు. వెంటనే అధికారుల సంఘంతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే అధికారుల సంఘం చేపట్టే భవిష్యత్ ఆందోళనలకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం, బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తాయని, అవసరమైతే ప్రత్యక్షంగా పాల్గొంటామని తెలిపారు. అధికారుల సమస్యలను పార్టీ అధిష్ఠానానికి తీసుకెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు నాగెల్లి సాంబయ్య, పింగళి సంపత్ రెడ్డి, దేవ శ్రీనివాస్, పొన్నం సదయ్య, కేశవరావు, శ్రీకాంత్ రావు, గండి శ్రీనివాస్ గౌడ్, దాసరి మల్లేష్, ఎం.డి. షరీఫ్, పూర్ణాకర్, వీవీ గౌడ్, వీరగోని సంతోష్ గౌడ్, వెంకటేశం, బర్ల సుధాకర్ స్వామి, పుదరి సత్యనారాయణ గౌడ్, శంకేసి రవీందర్, మర్యాద వేణి కుమార్, కాపరబోయిన భాస్కర్, శ్రీను, పిడుగు సురేష్, రాఘవ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, సంజీవ్, సారంగి తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి స్టేడియం అభివృద్ధి పనుల కోసం పరిశీలించిన జి ఎం





జ్యోతి నగర్ ఎన్టిపిసి జూలై 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం-1 ఏరియా పరిధిలోని గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో చేపట్టనున్న పలు అభివృద్ధి పనుల పరిశీలనార్థం రిటైర్డ్ స్పోర్ట్స్ ఆఫీసర్ రాజ్ కొమురయ్య, సింగరేణి కాలరీస్ సంస్థ ప్రతినిధులు, రిటైర్డ్ స్పోర్ట్స్ సూపర్వైజర్ రాజనారాయణ రెడ్డి స్టేడియాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా స్టేడియంలోని మౌలిక సదుపాయాలు, క్రీడాకారులు, పాదచారులకు అవసరమైన సౌకర్యాలను పరిశీలించారు. ముఖ్యంగా పాదచారులు నడిచేందుకు ప్రత్యేక ట్రాక్ ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా రామగుండం-1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, జియం మాట్లడుతూ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం అభివృద్ధిలో భాగంగా సింథటిక్ వాకింగ్ ట్రాక్, వాలీబాల్ కోర్టు, బాస్కెట్బాల్ కోర్టు ఫెన్సింగ్ ఏర్పాట్లు, గ్రౌండ్లో గడ్డి పెంపకం, తదితర పనులను చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయుటకు మరియు అలాగే స్టేడియాన్ని ఆధునిక క్రీడా వేదికగా తీర్చిదిద్దే లక్ష్యంతో అవసరమైన అభివృద్ధి పనులకు, సంబంధిత అనుమతులు కూడా లభించాయని జియం తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (సివిల్) వరప్రసాద్, సీనియర్ పీఓ హనుమంతరావు, మడ్డి ఎల్లయ్య గుర్తింపు సంఘం ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, బ్రాంచ్ సెక్రటరీ రంగు శ్రీను సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్డీఎల్ అంటే ఏమిటి.. ఇది శరీరంలో ఏం చేస్తుంది దీని స్థాయిలు తగ్గాలంటే ఏం చేయాలి

శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉండటం గుండె ఆరోగ్యానికి అత్యంత కీలకం. ముఖ్యంగా ఎల్డీఎల్ (హాణూ) లేదా చెడు కొలెస్ట్రాల్ అధికంగా పెరిగితే గుండెపోటు, పక్షవాతం వంటి గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం రెట్టింపవుతుంది. సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, ఆరోగ్యకరమైన జీవనశైలి కొలెస్ట్రాల్ను నియంత్రించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. వీటితోపాటు కొన్ని ఆహార సప్లిమెంట్లు కూడా ఎల్డీఎల్ స్థాయిలను తగ్గించడంలో సహాయకారిగా ఉంటాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇసబ్గోల్ (సైలియం హస్క్)లో కరిగే పీచు అధికంగా ఉంటుంది.

## సెన్సిటివ్ టూత్పేస్ట్లను అందరూ ఉపయోగించకూడదా నిపుణులు ఏం చెబుతున్నారు

చల్లని ఐస్క్రీమ్, వేడి టీ లేదా కాఫీ, తీపి పదార్థాలు తిన్నప్పుడు దంతాలలో ఒక్కసారిగా నొప్పి లేదా జలదరింపు అనిపించడం చాలా మందికి ఎదురయ్యే సమస్య. ఇలాంటి దంతాల సున్నితత్వాన్ని తగ్గించేందుకు చాలామంది ప్రత్యేకంగా తయారుచేసిన సెన్సిటివ్ టూత్పేస్ట్లను ఉపయోగిస్తున్నారు. ఇవి సాధారణంగా సురక్షితమైనవే అయినప్పటికీ, కొన్ని ప్రత్యేక ఆరోగ్య పరిస్థితులు ఉన్నవారు వాటి వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. సెన్సిటివ్ టూత్పేస్ట్లలో సాధారణంగా పొటాషియం నైట్రేట్ అనే పదార్థం ఉంటుంది. ఇది దంతాలలో బయటపడిన నరాల స్పందనను తగ్గించి, చల్లని, వేడి లేదా తీపి పదార్థాలు తిన్నప్పుడు కలిగే నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. అందువల్ల దంతాల సున్నితత్వంతో బాధపడేవారికి ఇది ఉపశమనం అందిస్తుంది.

### పొటాషియం స్థాయిలు పెరిగితే..

పొటాషియం శరీరానికి అత్యంత అవసరమైన ఖనిజం. ముఖ్యంగా గుండె సాధారణ లయలో కొట్టుకోవడం, కండరాలు సక్రమంగా పనిచేయడం వంటి కీలక ప్రక్రియల్లో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది. అయితే శరీరంలో పొటాషియం స్థాయిలు అవసరానికి మించి పెరిగితే గుండె విద్యుత్ వ్యవస్థపై ప్రభావం చూపి గుండె లయలో అసమానతలు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. తీవ్రమైన పరిస్థితుల్లో ఇది గుండె సంబంధిత సంక్లిష్టతలకు కూడా దారితీస్తుంది. అయితే ఈ విషయం విన్నంత మాత్రాన సెన్సిటివ్ టూత్పేస్ట్లు ప్రమాదకరమని భావించాల్సిన అవసరం లేదు. సాధారణంగా టూత్పేస్ట్ను బ్రష్ చేసిన తర్వాత ఉమ్మేస్తారు. దానిని మింగరు కాబట్టి శరీరంలోకి చేరే పొటాషియం పరిమాణం చాలా స్వల్పంగా ఉంటుంది. అందువల్ల ఆరోగ్యంగా ఉన్న చాలా మందికి ఇవి ప్రమాదాన్ని కలిగించే అవకాశం తక్కువ.

### గుండె సమస్యలు ఉన్నవారు..

అయితే కొన్ని వర్గాల వారు మాత్రం మరింత అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా రక్తపోటు లేదా గుండె వైఫల్యానికి ఏసీఈ ఇన్హిబిటర్లు, ఆంజియోటెన్సిన్ రిసెప్టర్ బ్లాకర్లు (ఏఆర్బీలు), పొటాషియం-స్పేరింగ్ డయూరెటిక్స్ వంటి మందులు వాడుతున్నవారు,

## మన్యంవీరుడు అల్లూరికి ఘన నివాళి

- ఎక్స్ వేదికగా నివాళి అర్పించిన బాబు, లోకేశ్
- అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి అనిత నివాళి



అమరావతి,జులై4 స్వాతంత్య్ర సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ నివాళులర్పించారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. అల్లూరి త్యాగం, ధైర్యం, దేశభక్తి భారత జాతికి చిరస్మరణీయమని ముఖ్యమంత్రి కొనియాడారు. మన్యం వీరుడి పోరాట పటిమ, విప్లవ కార్యాచరణ అనితర సాధ్యమని మంత్రి లోకేశ్ అన్నారు. 'స్వాతంత్య్ర సమర చరిత్రలో అజరామరమైన అధ్యాయంగా నిలిచారు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు. గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం బ్రిటిష్ పాలనకు ఎదురొడ్డి అపూర్వ సాహసాన్ని ప్రదర్శించిన మహనీయుడు. ఆయన త్యాగం, ధైర్యం, దేశభక్తి యావత్ భారత జాతికి చిరస్మరణీయం. అల్లూరి సీతారామరాజు 129వ జయంతి సందర్భంగా ఆ మహావీరుడికి ఘన నివాళులు అర్పిస్తున్నాను' అని చంద్రబాబు పోస్ట్ చేశారు. 'మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నాను. భారత స్వాతంత్య్ర ఉద్యమాన్ని విప్లవపథం వైపు నడిపిన పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు. దేశభక్తికి, త్యాగనిరతికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. ఆయన పోరాట పటిమ, విప్లవ కార్యాచరణ అనితర సాధ్యం. తెలుగుజాతికి, దేశానికి స్ఫూర్తిప్రదాతగా నిలిచిన అల్లూరి సీతారామరాజు సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందాం' అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. స్వాతంత్య్ర సమరయోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా నక్కపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద అల్లూరి విగ్రహానికి హోంమంత్రి అనిత పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్యం÷-ర కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి మన్యం వీరుడు అని కొనియాడారు. అల్లూరి దేశభక్తి, ధైర్యం యువతరానికి ఆదర్శమని హోంమంత్రి అన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో అల్లూరి జయంత్యుత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. తెలుగు జాతి ఉన్నంతవరకూ ఆయన త్యాగం ప్రజల గుండెల్లో ఉంటుందన్నారు. అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలకు ప్రతీక అని హోంమంత్రి అనిత కొనియాడారు.

## పాపికొండల యాత్ర మళ్లీ ప్రారంభం

**రాజమండ్రి, భద్రాచలం నుంచి యథావిధిగా యాత్ర**



రాజమండ్రి,జూలై4 భద్రతా కారణాల దృష్ట్యా గత జూన్ చివరి వారంలో తాత్కాలికంగా నిలిచిపోయిన ప్రపంచ ప్రసిద్ధ పాపికొండలు బోటింగ్ విహారయాత్రకు ఎట్టకేలకు అధికారులు మళ్లీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గోదావరి నది ఉధృతి తగ్గుముఖం పట్టడం, పర్యాటక బోట్ల ఫిట్‌నెస్ మరియు భద్రతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ యాత్రను అటు రాజమండ్రి పుష్కర ఘాట్ నుండి, ఇటు భద్రాచలం నుండి పర్యాటకుల సౌకర్యార్థం అందుబాటులోకి తెచ్చారు. ప్రకృతి ప్రేమికులకు, కుటుంబ సమేతంగా ఆహ్లాదకరమైన సమయాన్ని గడపాలనుకునే వారికి ఇది ఒక గొప్ప అవకాశం. గోదావరి జలవిహారంలో పర్యాటకులకు ఆధ్యాత్మికతతో పాటు ప్రకృతి అందాలను వీక్షించే అద్భుతమైన అవకాశం లభిస్తుంది. ఈ టూర్ ప్యాకేజీలో భాగంగా గండిపోచమ్మ ఆలయం, సుందరమైన పాపికొండలు, మరియు ప్రశాంతమైన పేరంటాలపల్లి ఆశ్రమం వరకు బోటింగ్ ప్రయాణం సాగుతుంది. ప్రయాణీకుల భద్రతకు పెద్దపీట వేస్తూ లైఫ్ జాకెట్లు మరియు అనుభవజ్ఞులైన సిబ్బందిని బోట్లలో అందుబాటులో ఉంచారు. ఇక టికెట్ ధరల విషయానికి వస్తే? పెద్దలకు రూ. 1250, మరియు 5 నుండి 10 సంవత్సరాల లోపు పిల్లలకు రూ. 1050 గా నిర్ణయించారు. చాలా కాలం తర్వాత బోటింగ్ పునఃప్రారంభం కావడంతో పర్యాటక రంగం మళ్లీ కళకళలాడనుంది.



# సర్ పక్రియకు రాజకీయ పార్టీలే సహకరించాలి!



హైదరాబాద్,జులై4 సర్ ప్రక్రియతో ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు కంగారు పడుతున్నాయి. ఇబ్బడిముబ్బడిగా ఉన్న మద్దతుదారుల ఓట్లు పోతాయన్న భావనలో ఉన్నారు. ముఖ్యంగా ఆంధ్రావారిలో చాలామందికి తెలంగాణలో ఓటు ఉంది. దీనిపై వారు ఆందోళన చెందుతున్నారు. రెండు ఓట్లు ఉంటే తొలగించడం ఖాయం. అలాగే హైదరాబాద్,విజయవాడ లాంటి తదితర పట్టణాల్లో ఉన్నవారికి కూడా అటు సొంతూళ్లు, ఇక్కడా ఓట్లు ఉన్నాయి. వీటిని తొలగిస్తే ఎలా అన్న ఆందోళనలో ఉన్నారు. అన్నింటికి మించి పాతబస్తీ లోనే ఎక్కువ గందరగోళం కనిపిస్తోంది. ఇక్కడ తిష్టవేసిన రోహింగ్యాలతో పాటు, ఇతర దేశాల వారిని గుర్తించడం కొంచెం కష్టమే. ఇకపోతే అధికారులు రోజువారీ సమీక్ష చేస్తూ సర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటి వరకు ఎక్కడా ఎలాంటి పొరపాట్లు రాలేదు. నకిలీ ఓట్లను నిరోధించేందుకు పక్కాగా ఓ వ్యవస్థ అంటూ లేదు. ఆధార్, పాన్ కార్డులకు పర్మినెంట్ నంబర్ ఉంటోంది. కానీ ఓటుకు అలాంటిదేమీ లేదు. అలాంటి పక్కా వ్యవస్త ఉంటే తప్ప ఎన్నిసార్లు సర్ ప్రక్రియ చేపట్టినా నకిలీ ఓట్లు తొలగింపు అసాధ్యమే. ఇకపోతే ఇల్లుమారిన లేదా, చనిపోయిన వారి ఓట్లను ఎలా తొలగిస్తారన్నది కూడా ప్రశ్నే. ఇదిలావుంటే అన్ని రాజకీయ పార్టీలు సమావేశాలు పెట్టి తమ కార్యకర్తలను అప్రమత్తం చేస్తున్నాయి. ఓట్లు తొలగిపోకుండా చూడాలని జాగ్రత్తలు చెబుతున్నాయి. అందుకు బూత్‌లెవల్లో శిక్షణ కూడా ఇచ్చారు. ఓ వైపు ఈ ప్రక్రియ కొనసాగుతుండగానే సమావేశాలు కొనసాగుతున్నాయి. దీనిని బట్టి రాజకీయ పార్టీల్లో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. నకిలీ ఓట్లను తొలగించే విధానాన్ని కేంద్ర ఎన్నికల సంఘం సర్ ద్వారా గత కొన్నేళ్లుగా సంస్కరిస్తోంది. ఇది కొత్తగా బిజెపి ఏలుబడిలో తీసుకువచ్చిందేమీ కాదు. గతంలో యూపిఎ హయాంలోనూ సర్ ప్రక్రియ సాగింది. అయితే అప్పట్లో తూతమంత్రంగా సాగడంతో ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. 'సర్' పక్రియ చట్టబద్ధమేనని, కానీ వాటి కోసం అవలంబించే పద్ధతుల్లో మార్పులు తెచ్చుకోవాలని ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం అన్ని రాజకీయ పార్టీలకు, కేంద్ర ఎన్నికల సంఘానికి హితవు చెప్పింది. ఓటు హక్కు ఒకటే యువత భవిష్యత్‌ను నిర్మించుకునేందుకు ఉన్న ఏకైక ఆయుధమని నమ్ముతుంటాం. ఓటు ఉంటేనే నేతలు ఉంటారు. అధికారం ఉంటుంది. అందుకే ఓట్ల కోసం అభ్యర్థులు, పార్టీలు డబ్బులు విరజిమ్మడం ద్వారా అధికార పీఠం దక్కించుకునేందుకు నానా గడ్డీ కరుస్తుంటారు. ఇప్పుడు సర్ ప్రక్రియ ద్వారా తమవారి ఓట్లు పోకుండా జాగ్రత్త పడడం ఇందులో భాగమే.ప్రజాస్వామ్యంలో ధనస్వామ్యం చొరబడిన తరవాత ప్రజాస్వామ్యం ఇప్పుడు వికటిస్తున్నది. ఈ పరిస్థితుల్లో 'ఓటు' దుర్వినియోగం అవుతోంది. డబ్బులు పెట్టి ఓట్లు కొనసడం అలవాటు చేసుకున్నారు. దొంగ ఓట్లతో జాతర నడిపిస్తున్నారు. స్థానికంగా లేని వారికి ఓటు హక్కు కల్పించడం, ఆ ఓటును ఎవరో వేసేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో సర్' పేరుతో అసలుసిసలు ఓటర్లను జాబితాలోంచి తీసేస్తున్నారన్న ఆరోపణల మధ్య రాజకీయ పార్టీలు ఓట్లను దక్కించుకునేందుకు జాగ్రత్త పడుతున్నాయి. బీహార్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, తదితర రాష్ట్రాలకు సర్ ప్రక్రియ పూర్తయిన తరవాతనే ఎన్నికలు జరిగాయి. కొన్ని చోట్ల ప్రభుత్వాలు మారడంతో ఓట్లను తొలగిస్తున్నారన్న ప్రచారం చేపట్టారు. ఇంత ప్రక్షాళన జరిగినా కొన్ని చోట్ల అక్రమంగా తమ ఓట్లు తొలగించారన్న ఆవేదనలు వినిపిస్తూనే ఉన్నాయి. సాధారణ పౌరులెవరికీ 'సర్' పట్ల ఎలాంటి అసంతృప్తి లేదు. ఈ పక్రియలో ఓటు హక్కు కోల్పోయామని ఆందోళన చెందిన ఓటర్లు కూడా ఇప్పుడు ఒక్కక్కరూ ఆందోళన చెందుతున్నారు. ఏ వ్యవస్థలో అయినా లోపభూయిష్టమైన విధానాలకు చెక్ పెట్టాల్సిందే. ఓటు ఉన్నవారు నిర్భయమంగా ఉండాల్సిందే. ఎలాంటి ఆందోళనలు అవసరం లేదు.

ఎన్నికల సంఘం కూడా అలాంటి వారిని ఎక్కడా తప్పు పట్టడం లేదు. జాబితాలో తొలగించడం లేదు.

అవగాహన లేనివారు మాత్రమే ఆందోళనతో అయోమయంలో పడిపోతున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా ఎంతో విశ్వసనీయత కలిగి ఉండటం అవసరం. రెండు ఓట్లు, ఇక్కడ లేని వారి ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు తొలగించేందుకు ఇసికి రాజకీయ పార్టీలు సహకరిస్తే సమస్య సులువుగా పరిష్కారం అవుతుంది. కానీ రాజకీయా పార్టీలు అలా చేయడం లేదు. రాజకీయ పార్టీల చర్యలు ఓటర్లలోనూ గందరగోళంలఅట పడేసేలా ఉంటోంది. ఓట్లు పోతాయంటూ చేస్తున్న హెచ్చరికలు భయాందోళనకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారు తమ ఓటు ఎక్కడ పోతుందో అన్న ఆందోళన చెందుతున్నారు. శాశ్వతంగా ఒకే ప్రాంతంలో నివసించే వారిఓట్ల జోలికి ఇసి వెళ్లడం లేదు. కొన్ని చోట్ల తాము వెళ్లినప్పుడు ఓటర్లు అక్కడ లేకపోవడం, తగిన కారణాలు చూపక పోవడంతో తొలగించడం జరుగుతోంది. ఇంటింటికీ వెళ్లి ధృవీకరణద్వారా జాబితాను జల్లెడ పడుతున్నారు. ఒకటి కన్నాఎక్కువ ప్రాంతాల్లో పేర్లు నమోదై, వారు మరో చోట నివసిస్తుంటే వారి ఓటు హక్కు ఆ ప్రాంతానికే మార్చుకోవాలి. ఎక్కడ శాశ్వత నివాసం ఉంటుందో అక్కడే ఓటును పొందాలి. అంతేగానీ పలుచోట్ల ఓటును కలిగి ఉండడం కూడా నేరం. ఇలాంటి విషయాలను రాజకీయా పార్టీలు ప్రచారం చేయడం లేదు. రాజకీయ ఎత్తుగడ కోసం ఓట్లు తొలగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నాయి. 'సర్' పూర్తిగా చట్టబద్ధమైన పారదర్శక పక్రియ అనడంలో సందేహమే లేదు. కేంద్ర ఎన్నికల సంఘం తరచు సమీక్షలు చేయడం ద్వారా ఓటర్ల గుర్తింపునకు వెసులు బాటుగా అవగాహన కల్పించడం, వారి ఓటుకు చోటు లభించేటట్లు చేయడం అత్యంతావశ్యకం. అవగాహనలోపం వల్ల అర్హులైన ఓటర్లు కూడా తమ 'ఓటుహక్కును దక్కించుకోవడం కోసం అజాగ్రత్తగా ఉండరాదు. రాజకీయ పార్టీలు గ్రామాల వారీగా జాబితాలు ముందుర వేసుకుంటే ఎవరు స్థానికులో ఎవరు కాదో తెలుస్తుంది. ఎవరు ఓటరో కాదో తెలుస్తుంది. చనిపోయిన వారు ఎవరో కూడా వారికి తెలుసు. ఇలాంటి విషయాల్లో ఆయా పార్టీలు నేరుగా ఎన్నికల సంఘానికి సహకరించి, అనర్హత కలిగిన ఓట్లను తొలగించాలి. అప్పుడే ఓటరు సమగ్ర జాబితా రూపొందగలదు.

# ఇరాన్ సుప్రీం ఖమేనీ అంత్యక్రియలు ప్రారంభం

**భారత బృందంలో బీహార్ గవర్నర్, కేంద్రమంత్రి**



టెహ్రాన్,జులై4 అమెరికా దాడుల్లో మృతిచెందిన ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు శనివారం అధికారికంగా ప్రారంభమయ్యాయి. అమెరికా- ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఈ ఏడాది ఫిబ్రవరి 28న మరణించిన 86 ఏళ్ల ఖమేనీకి చివరి వీడ్కోలు పలికేందుకు వేలాదిగా ప్రజలు టెహ్రాన్ నగరానికి తరలివచ్చారు. దేశ జెండాతో కప్పిన ఖమేనీ పార్థివదేహాన్ని నల్ల తలపాగా ఉంచిన శవపేటికలో పెట్టి అంతిమ సందర్శనకు ఉంచారు. అమెరికా దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ఖమేనీ కుటుంబ సభ్యుల పార్థివదేహాలనూ ఆయన పక్కనే ఉంచారు. అందులో ఖమేనీ 14 నెలల మనవరాలి చిన్న శవపేటిక అందరి మనసులను కలచివేస్తోంది. ఆ చిన్నారి శవపేటిక పక్కనే ఆమె ఫొటోను కూడా ఉంచారు. వారం రోజుల అంతిమ సంస్కారాల్లో భాగంగా శుక్రవారం సాయంత్రమే ఖమేనీ పార్థివదేహం టెహ్రాన్‌కు చేరుకుంది. దీంతో గ్రాండ్ మొసల్లా ప్రాంగణం వెలుపల భారీ సంఖ్యలో అభిమానులు, మద్దతుదారులు బారులు తీరారు. శనివారం ఉదయం గ్రాండ్ మొసల్లా ద్వారాలు తెరవగానే వేలాది మంది లోపలికి ప్రవేశించి ఖమేనీకి కన్నీటి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎర్ర జెండాలు చేతబట్టి వచ్చిన మద్దతుదారులు అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. వారి నినాదాలతో గ్రాండ్ మొసల్లా ప్రాంగణం మార్మోగిపోతోంది. 'నా ప్రియమైన నాయకుడికి వీడ్కోలు చెప్పేందుకు వచ్చాను. ఇలాంటి రోజు వస్తుందని ఎన్నడూ ఊహించ లేదు. ఈ విషాదాన్ని చూడకముందే నేను చనిపోయి ఉంటే బాగుండేది' అంటూ ఓ యువకుడు భావోద్వేగానికి గురయ్యాడు. కాగా, రాబోయే మూడు రోజుల్లో ఒక్క టెహ్రాన్‌లోనే 1.5 నుంచి 2 కోట్ల మంది వరకు ఖమేనీ అంత్యక్రియల్లో పాల్గొనే అవకాశం ఉందని ఇరాన్ అధికారులు అంచనా వేస్తున్నారు.

మరోవైపు ఇరాన్ పార్లమెంట్ స్పీకర్, అమెరికాతో చర్చలకు ప్రధాన ప్రతినిధిగా వ్యవహరించిన మహమ్మద్ బాఘర్ ఘాలిబాఫ్ సహా పలువురు ప్రముఖులు ఖమేనీకి నివాళులర్పించారు. తాజా దాడుల్లో మరణించిన రివల్యూషనరీ గార్డ్స్ మాజీ చీఫ్ స్థానంలో నియమితులైన అహ్మద్ వాహిదీ కూడా అంతిమ సంస్కారాల్లో పాల్గొన్నారు. భారత్ తరపున బిహార్ గవర్నర్ సయ్యద్ అటా హుస్సైనీన్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరిటా ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు. కాగా, సోమవారం





వరకు ఖమేనీ పార్థివదేహాన్ని టెహ్రాన్‌లో ప్రజల సందర్శనార్థం ఉంచనున్నారు. అనంతరం నగరం లో భారీ అంతిమయాత్ర నిర్వహిస్తారు. మంగళవారం నాడు పవిత్ర నగరమైన ఖోమ్‌కు, బుధవారం ఇరాక్‌లోని పవిత్ర ప్రాంతాలకు తీసుకెళ్తారు. గురువారం నాడు ఈశాన్య ఇరాన్‌లోని ఖమేనీ స్వస్థలమైన మష్హద్‌లో ప్రభు త్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# ప్యారడైజ్ మూవీపై నాని ఫోకస్




### కొత్త చిత్రాలకు డేట్లు కుదరక నో

నేచురల్ స్టార్ నాని హీరోగా, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ది ప్యారడైజ్ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 'దసరా' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రం కావడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై నిర్మాత సుధాకర్ చెరుకూరి భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో నాని 'జడల్' అనే పూర్తి స్థాయి మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయనకు జోడీగా కయాదు లోహర్ 'సుబ్బలక్ష్మి' పాత్రలో నటిస్తోంది. విలక్షణ నటుడు మోహన్ బాబు ప్రధాన ప్రతినాయకుడిగా కనిపించనుండగా, సోనాలి కులకర్ణి, రాఘవ్ జుయల్, సంపూర్ణేశ్ బాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా, జీకే విష్ణు సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మొదట ఈ సినిమాను ఆగస్టు 21న విడుదల చేయాలని భావించినప్పటికీ, నిర్మాణ పనులు ఆలస్యం కావడంతో విడుదల తేదీ సెప్టెంబర్ 25కు మారే అవకాశాలు ఉన్నట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ది ప్యారడైజ్’పై పూర్తి దృష్టి పెట్టిన నాని, ఇతర సినిమాలను తాత్కాలికంగా పక్కన పెట్టినట్లు తెలుస్తోంది. షూటింగ్ ఆలస్యం కావడం వల్ల ఆయన రెండు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను వదులుకోవాల్సి వచ్చినట్లు సమాచారం. మొదటిది, 'హాయ్ నాన్న' దర్శకుడు శౌర్యువ్ సిద్ధం చేసిన కొత్త సినిమా. కథ నచ్చినా డేట్స్ అందుబాటులో లేకపోవడంతో, ఆ ప్రాజెక్ట్‌ను వేరే హీరోతో ముందుకు తీసుకెళ్లాలని నాని సూచించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ కథ విజయ్ దేవరకొండ వద్దకు వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. ఇక రెండోది, 'జై భీమ్' దర్శకుడు టీజే జ్ఞానవేల్ రూపొందించాలనుకున్న చిత్రం. కథపై నానికి మంచి అభిప్రాయం ఉన్నప్పటికీ, డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో ఈ కాంబినేషన్ కార్యరూపం దాల్చలేదని తెలుస్తోంది. ప్రస్తుతం జ్ఞానవేల్ హీరో సూర్యతో తన తదుపరి చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 'ది ప్యారడైజ్' పూర్తయిన తర్వాత దర్శకుడు సుజీత్‌తో కలిసి 'బ్లడీ రోమియో' అనే సినిమా చేయాలని నాని భావిస్తున్నట్లు ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. అయితే సుజీత్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో 'ఓజీ–2' ప్రాజెక్ట్‌పైనా దృష్టి పెట్టడంతో, నాని–సుజీత్ సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుందన్నది ఆసక్తికరంగా మారింది. నిర్మాతపై అదనపు ఆర్థిక భారం పడకుండా ఉండాలనే ఉద్దేశంతో నాని తన తదుపరి కమిట్‌మెంట్లను వాయిదా వేసి, 'ది ప్యారడైజ్'ను పూర్తి చేయడంపైనే పూర్తి దృష్టి సారించినట్లు సమాచారం.




# నా లైఫ్ పార్ట్‌నర్ సెన్సిబుల్‌గా ఉండాలి

### నటి శ్రీలీల మనోగతం

టాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ అండ్ ఎనర్జిటిక్ బ్యూటీ శ్రీలీల పెళ్లి, రిలేషన్‌షిప్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్న బ్యూటీ.. తనకు కాబోయే వాడు ఎలా ఉండాలి? తన లైఫ్ పార్ట్‌నర్‌లో ఎలాంటి క్వాలిటీస్ వెతుకుతుంది? అనే విషయాలపై తాజాగా క్లారిటీ ఇచ్చింది. ఒక ఇంటర్వ్యూలో శ్రీలీలను రిలేషన్‌షిప్ గురించి అడగగా, తన మనసులోని మాటను పంచుకుంది. తనకు కాబోయే వాడు ముఖ్యంగా మూడు లక్షణాలు కలిగి ఉండాలని స్పష్టం చేసింది. 'నాకు లైఫ్ పార్ట్‌నర్‌గా వచ్చే వ్యక్తి చాలా సెన్సిబుల్‌గా ఉండాలి. అలాగే ఇతరుల భావాలను గౌరవించే సెన్సిటివ్ మనస్తత్వం ఉండాలి. వీటన్నింటితో పాటు మోస్ట్ ఇంపా÷–టóౖ÷ంట్ క్వాలిటీ.. అతనికి మంచి సెన్స్ ఆఫ్ హ్యూమర్ కచ్చితంగా ఉండాలి' అని శ్రీలీల పేర్కొంది. కేవలం






లుక్స్ మాత్రమే కాకుండా, వ్యక్తిత్వానికి, ఎదుటివారిని అర్థం చేసుకునే గుణానికే తాను మొదటి ప్రాధాన్యత ఇస్తానని ఈ బ్యూటీ హింట్ ఇచ్చేసింది. ప్రస్తుతం శ్రీలీల చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. గ్లామర్, యాక్టింగ్, అదిరిపోయే డాన్స్‌లతో కుర్రకారు మనసు దోచుకున్న ఈ ముద్దుగుమ్మ.. రిలేషన్‌షిప్ విషయంలో ఇంత క్లారిటీగా ఉండటంపై ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. శ్రీలీల చెప్పిన క్వాలిటీస్ విన్నాక.. 'బాస్.. ఆ క్వాలిటీస్ మనలో ఉన్నాయో లేదో ఒకసారి చెక్ చేసుకోవాల్సిందే' అంటూ నెటిజన్లు, అబ్బాయిలు సోషల్ మీడియాలో సరదా కామెంట్స్ పెడుతున్నారు.

# నేనూ కాస్టింగ్ కౌచ్ ఎదుర్కొన్నా

### నటి పరిణీత బోర్తకుర్ వెల్లడి



సినీ ఇండస్ట్రీలో కాస్టింగ్ కౌచ్‌పై ఎన్నో ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. చాలామంది భయంతో బయటకు చెప్పకుండా మౌనం పాటిస్తుంటే, కొంతమంది మాత్రం సమయం వచ్చినప్పుడు తాము ఎదుర్కొన్న చేదు అనుభవాలను ధైర్యంగా పంచుకుంటున్నారు. తాజాగా ప్రముఖ నటి పరిణీత బోర్తకుర్ కూడా తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన ఒక షాకింగ్ సంఘటనను బయటపెట్టడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పరిణీత బోర్తకుర్ సౌత్ సినీ ఇండస్ట్రీలో తనకు ఎదురైన అనుభవాన్ని గుర్తు చేసుకున్నారు. సినీ రంగంలో చేదు అనుభవాలు తాను కూడా ఎదుర్కొన్నానని ఆమె స్పష్టం చేశారు. అయితే ఈ పరిశ్రమలో ఒక మంచి విషయం కూడా ఉందని, ఒక వ్యక్తి అనుమతి లేకుండా ఎవరూ ఏమీ చేయలేరని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో మన ప్రవర్తన కూడా కీలకంగా ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. తన కెరీర్ ప్రారంభ దశలో ఒక దక్షిణాది సినిమా కోసం తన ఫొటోలు షార్ట్‌లిస్ట్ అయ్యాయని సమాచారం వచ్చిందని పరిణీత చెప్పారు. ఆ తర్వాత ఆఫీస్‌కు వెళ్లగా అక్కడ మరికొందరు అభ్యర్థులు కూడా ఉన్నారని తెలిపారు. కొంతసేపటి తర్వాత తననే హీరోయిన్‌గా ఎంపిక చేశామని చెప్పి ఒప్పందంపై సంతకం చేయాలని కోరారని వివరించారు. ఆ సమయంలో అంతా సాధారణంగానే అనిపించిందని, సినిమా అవకాశం రావడంతో ఆనందపడ్డానని గుర్తు చేసుకున్నారు. అయితే ఆ తర్వాత జరిగిన సంఘటన మాత్రం తన జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేనిదని ఆమె చెప్పారు. మొదట తన శరీర కదలికలు తెలుసుకోవాలని దర్శకుడు చెప్పడంతో డ్యాన్స్‌కు సంబంధించిన విషయమే మాట్లాడుతున్నారని భావించానని తెలిపారు. కానీ వెంటనే మన ఇద్దరి మధ్య శారీరక సంబంధం ఉండాలని కోరుకుంటున్నానని అతను చెప్పడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యానన్నారు. అప్పటికి తన వయసు కేవలం 21 ఏళ్లు మాత్రమేనని, భయంతో గుండె వేగంగా కొట్టుకోవడం మొదలైందని చెప్పారు. వెంటనే అక్కడి నుంచి లేచి నిలబడి తాను ఆ సినిమా చేయనని చెప్పి బయటకు వచ్చేశానని వెల్లడించారు.ఆ సంఘటన తర్వాత వెంటనే తన తండ్రికి ఫోన్ చేసి జరిగిన విషయం మొత్తం చెప్పానని పరిణీత తెలిపారు. తన తండ్రి కూడా సినిమా అవసరం లేదని, వెంటనే ఇంటికి వచ్చేయమని చెప్పారని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఆ దర్శకుడు ఫోన్ చేసి ఈ విషయం బయటకు చెప్పొద్దని, తాను కుటుంబానికి పెద్దవాడినని వేడుకున్నాడని వెల్లడించారు. సినిమాలో మంచి పాత్ర ఇస్తానని చెప్పినా, అలాంటి వ్యక్తితో కలిసి పనిచేయడం తనకు ఇష్టం లేదని స్పష్టం చేసి ఆ అవకాశాన్ని పూర్తిగా తిరస్కరించానన్నారు. పని కోసం ఎప్పుడూ అక్రమ మార్గాలను ఆశ్రయించలేదని, కెరీర్ కంటే ఆత్మగౌరవానికే ఎక్కువ విలువ ఇచ్చానని పరిణీత బోర్తకుర్ స్పష్టం చేశారు. ఇక పరిణీత బోర్తకుర్ 'బేపన్నా', 'సావధాన్ ఇండియా', 'గుప్తా బ్రదర్స్', 'ఏక్ థా రాజా ఏక్ థీ రాణి' వంటి పలు టెలివిజన్ షోలతో ప్రేక్షకులకు చేరువయ్యారు.

# వైభవ్ సూర్యవంశీని ఓదార్చిన సంజూ శాంసన్!

ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న టీమిండియా..వర్షం కారణంగా రద్దయిన తొలి టీ20లో మోస్తారు ప్రదర్శన కనబర్చింది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా మరికొద్ది సేపట్లో మాంచెస్టర్ వేదికగా ప్రారంభమయ్యే రెండో టీ20లో బరిలోకి దిగనుంది. ఈ మ్యాచ్ కోసం టీమిండియా అన్ని విధాల సిద్ధమైంది. ముఖ్యంగా భారత బ్యాటర్లు నెట్స్‌లో ముమ్మర సాధన చేశారు.ఈ సిరీస్ నేపథ్యంలో టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఈ 15 ఏళ్ల కుర్రాడు అంతర్జాతీయ అరంగేట్రం కోసం సిద్ధంగా ఉన్నాడు. అభిమానులు కూడా వైభవ్ అరంగేట్రం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, అతనికి తుది జట్టులో అవకాశం రావడానికి మరికొంత సమయం పడుతుందని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హింట్ ఇచ్చారు. ప్రాక్టీస్ సెషన్‌లో వయసులో చాలా చిన్నవాడైన వైభవ్ సూర్యవంశీని జట్టులోని సీనియర్ ఆటగాళ్లు ఎంతో గారాబంగా చూసుకుంటున్నారు. అయితే శనివారం ఉదయం జరిగిన నెట్ ప్రాక్టీస్ సెషన్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. టీమిండియా టాపార్డర్ బ్యాటర్లు అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, సంజూ శాంసన్ నెట్స్‌లో సుదీర్ఘ సమయం పాటు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశారు. దాంతో వైభవ్ సూర్యవంశీకి బ్యాటింగ్ ప్రాక్టీస్ చేసేందుకు తగిన సమయం దొరకలేదు. ప్రాక్టీస్‌కు కూడా అవకాశం రాకపోవడంతో వైభవ్ సూర్యవంశీ తీవ్ర నిరాశకు గురయ్యాడు. నెట్స్ బయట ఒంటరిగా కూర్చొని విచారంగా కనిపించాడు. వైభవ్ నిరాశను గమనించిన సంజూ శాంసన్ వెంటనే అతని వద్దకు వెళ్లి ఓదార్చాడు. అతని భుజంపై చేయి వేసి ప్రేమగా మాట్లాడాడు. 'తమ్ముడూ.. అవకాశం రాలేదని బాధపడకు.. నీ సమయం కచ్చితంగా వస్తుంది. అప్పుడు నిన్ను ఎవరూ అడ్డుకోలేరు. ఎంతసేపైనా బ్యాటింగ్ ప్రాక్టీస్ చేయవచ్చు. ఎప్పుడూ నవ్వుతూ ఉండు.'అని సంజూ శాంసన్ ధైర్యం చెప్పాడు. అంతేకాకుండా, 15 ఏళ్ల చిన్న వయసులోనే టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌ను పంచుకోవడం ఒక గొప్ప అవకాశమని శాంసన్ గుర్తుచేశాడు. ఈ అద్భుతమైన క్షణాలను ఆస్వాదించాలని, ఇక్కడి అనుభవం జీవితాంతం గుర్తుంటుందని సలహా ఇచ్చాడు.

# రాజమౌళికి అరుదైన గౌరవం

- వాల్ ఆఫ్ ఫిల్మ్ మేకర్స్'లో చోటు




దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళికి ఫ్రాన్స్ లో మరొక అరుదైన గౌరవం దక్కింది. ఫ్రాన్స్ లోని లూమియర్ ఇన్స్టిట్యూట్, దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళిని ప్రత్యేకంగా సత్కరించింది. అక్కడి 'వాల్ ఆఫ్ ఫిల్మ్ మేకర్స్' పై ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ దర్శకుల పేర్లు ఉన్నాయి. ఇప్పుడు రాజమౌళి పేరు కూడా ఆ జాబితాలో చేరింది. ఈ ప్రోగ్రామ్ లో రాజమౌళి తెరకెక్కించిన 'ఈగ', 'ఆర్ఆర్ఆర్' సినిమాలను ప్రదర్శించారు. 2012 లో విడుదలైన 'ఈగ', చిన్న కాన్సెప్ట్ ను కొత్తగా చూపించిన సినిమాగా గుర్తింపు పొందింది. ఇక 'ఆర్ఆర్ఆర్' ప్రపంచవ్యాప్తంగా విడుదలై పలు అంతర్జాతీయ అవార్డులు అందుకోవడంతో పాటు, భారతీయ సినిమాపై విదేశీ ప్రేక్షకుల దృష్టిని మరింత ఆకర్షించింది. ఇటీవలే పారిస్ లోని 'సినీమాథెక్ ఫ్రాంకైస్' థియేటర్ లో రాజమౌళి పేరుతో శాశ్వత సీటును కేటాయించగా, ఇప్పుడు లూమియర్ ఇన్స్టిట్యూట్ జక్కన్న చిత్రాలతో ప్రత్యేక రెట్రోస్పెక్టివ్ ను నిర్వహిస్తుంది. 'బాహుబలి', 'ఈగ', 'ఆర్ఆర్ఆర్' లాంటి చిత్రాలను ప్రదర్శిస్తూ, భారతీయ సినిమాలపై అంతర్జాతీయ ప్రేక్షకుల్లో ఆసక్తి ఎలా పెరుగుతోందో ఈ కార్యక్రమం మరోసారి చూపిస్తుంది.

# శరవేగంగా ప్రభాస్ స్పిరిట్ షూటింగ్

- నగర శివారులో జెట్ స్పీడ్‌తో చిత్రీకరణ




రెబల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'స్పిరిట్' షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించిన తాజా అప్‌డేట్ అభిమానుల్లో మరింత ఆసక్తిని పెంచుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జెట్ స్పీడ్‌లో సాగుతుండగా.. చిత్ర బృందం ఎలాంటి విరామం లేకుండా వరుస షెడ్యూళ్లతో దూసుకెళుతోంది. స్పిరిట్ షూటింగ్‌లో ఇప్పటికే దాదాపు 70 శాతం పూర్తయినట్లు, కేవలం 30 శాతం చిత్రీకరణ మాత్రమే మిగిలి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కోసం ప్రభాస్ కూడా పూర్తిస్థాయిలో సమయం కేటాయిస్తూ.. ప్రతి యాక్షన్ సన్నివేశాన్ని డూప్ లేకుండా స్వయంగా చేస్తున్నారని సమాచారం. యాక్షన్ సీక్వెన్స్‌లలో ప్రభాస్ అంకితభావం చిత్ర యూనిట్‌ను కూడా ఆకట్టుకుంటోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక దర్శకుడు సందీప్ రెడ్డి వంగా పనితీరు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రీ–ప్రొడక్షన్ దశలోనే ప్రతి సన్నివేశాన్ని, షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా సిద్ధం చేసుకునే ఆయన.. సెట్స్‌పైకి వెళ్లిన తర్వాత మాత్రం శరవేగంగా చిత్రీకరణ పూర్తి చేసే దర్శకుడిగా పేరొందాడు. 'స్పిరిట్' విషయంలోనూ అదే వ్యూహాన్ని అమలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముందస్తు ప్రణాళిక కారణంగానే షూటింగ్ ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా కొనసాగుతోందని సమాచారం.

# 10న విడుదలవుతున్న లెనిన్

### నేడు తిరుపతిలో ప్రీ రిలీజ్ ఈవెంట్




అక్కినేని అఖిల్ హీరోగా, అందాల తార భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటించిన చిత్రం 'లెనిన్'. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూలై 10న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అఖిల్ కెరీర్‌లో ఎంతో కీలకంగా భావిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. విడుదల తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్రబృందం ప్రచార కార్యక్రమాలలో మరింత వేగవంతం చేసింది. ఇప్పటికే విడుదలైన 'లెనిన్' ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా యాక్షన్, ఎమోషన్స్, నాగార్జున వాయిస్ ఓవర్‌తో రూపొందిన ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. తాజాగా ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ తేదీ, వేదికను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. జూలై 5న తిరుపతిలోని నెహ్రూ మున్సిపల్ గ్రౌండ్స్‌లో లెనిన్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను చిత్ర యూనిట్ ఘనంగా నిర్వహించనుంది. ఈ ఈవెంట్‌కు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

# చితక్కొట్టిన బెథెల్.. రెండో టీ20లో ఓడిన టీమిండియా..!




మాంచెస్టర్‌లో ఇంగ్లండ్ యువకెరటం జాకబ్ బెథెల్(76 నాటౌట్) చితక్కొట్టాడు. భారత బౌలర్లను బెంబేలెత్తించిన ఈ చిచ్చరపిడుగు మెరుపు అర్ధ శతకంతో ఇంగ్లండ్‌ను గెలిపించాడు. 191 పరుగుల ఛేదనలో అర్ష్‌దీప్ సింగ్(3-40) తొలి ఓవర్లోనే రెండు వికెట్లతో భయపెట్టినా.. బెథెల్ బెదరలేదు. హ్యారీ బ్రూక్(32), టామ్ బ్యాంటన్(39)లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. అతడి తుఫాన్ ఇన్నింగ్స్ కారణంగా రెండో టీ20లో భారత జట్టు చిత్తుగా ఓడింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఆతిథ్య జట్టు 1-0తో ముందంజ వేసింది. ఐర్లాండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురైన భారత జట్టు ఇంగ్లండ్ పర్యటనను ఓటమితో ప్రారంభించింది. 191 పరుగుల భారీ ఛేదనలో తొలి ఓవర్లోనే అర్ష్‌దీప్ సింగ్(3-40) ఇంగ్లండ్ ఓపెనర్లను పెవిలియన్ చేర్చారు. ఫిల్ సాల్ట్(0) తొలి బంతికే ఔటవ్వగా.. జోస బట్లర్(0) అతడిని అనుసరించాడు. ఆ తర్వాత కెప్టెన్ హ్యారీ బ్రూక్ (39), జాకబ్ బెథెల్(76 నాటౌట్) బౌండరీలతో చెలరేగారు. వీరిద్దరూ 23 బంతుల్లోనే 50 రన్స్ జోడించి భయపెట్టారు. అయితే.. అక్షర్ పటేల్ బౌలింగ్‌లోలెగ్ సైడ్ ఆడబోయిన బ్రూక్ వికెట్ కీపర్ ఇషాన్ చేతికి చిక్కాడు. అంపైర్ నాటౌట్ ఇవ్వగా రివ్యూతో అతడి వికెట్ సాధించింది భారత్.




53 వద్దే మూడో వికెట్ పడినా టామ్ బ్యాటన్(39) జతగా బెథెల్ దంచాడు. వరుణ్ ఓవర్లో 6, 4 కొట్టగా 10 ఓవర్లకు ఇంగ్లండ్ 91 రన్స్ చేసింది. రెండో స్పెల్‌లో బంతి అందుకున్న అర్ష్‌దీప్ ఆతిథ్య జట్టుకు షాకిస్తూ బ్యాంటన్‌ను వెనక్కి పంపాడు. కానీ, బిష్ణోయ్ వేసిన 17వ ఓవర్లో రెచ్చిపోయిన బెథెల్.. మూడు సిక్సర్లు, ఫోర్‌తో 27 రన్స్ పిండుకున్నాడు. అంతే.. మ్యాచ్ ఇంగ్లండ్ వైపు మళ్లింది. విజయానికి 14 బంతుల్లో 12 రన్స్ అవసరమైన వేళ విల్ జాక్స్(7) ఔటైనా.. అర్చర్ అండగా లాంఛనం ముగించాడీ హిట్టర్.

### ఇషాన్, అభిషేక్ మెరవగా..

టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఓపెనర్లు శుభారంభమిచ్చారు. అభిషేక్ శర్మ(43), వైభవ్ సూర్యవంశీ(14)లు దూకుడుగా ఇన్నింగ్స్ ఆరంభించి తొలి వికెట్‌కు 50 రన్స్ జోడించారు. అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేసిన వైభవ్.. జోఫ్రా ఆర్చర్ తొలి బంతినే సిక్సర్‌గా మలిచాడు. అనంతరం టంగ్‌కు సిక్సర్ రుచి చూపాడు. కానీ, విల్ జాక్స్ ఓవర్లో ముందుకొచ్చి ఆడబోయి స్టంపౌటయ్యాడు. దాంతో, అరంగేట్రం మ్యాచ్‌లో ఔటైన తొలి భారత ఆటగాడిగా మరో రికార్డు నెలకొల్పాడు.

అభిషేక్ శర్మ(43), ఇషాన్ కిషన్(49)

కాసేపటికే సామ్ కరన్ ఓవర్లో అభిషేక్ వెనుదిరిగాడు. ఓపెనర్లు విఫలమైనా ఇషాన్ కిషన్(49), కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(37)లు వేగంగా ఆడారు. మూడో వికెట్‌కు 65 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని డాసన్ విడదీశాడు. శివం దూబే(5) నిరాశపరచగా.. చివరి ఓవర్లో తిలక్ వర్మ(24 నాటౌట్) 6, 6, 4 కొట్టాడు. దాంతో, భారత్ 7 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది.

# వాళ్లిద్దరి కెరీర్ త్వరగా ముగుస్తుంది!

### లెజెండరీ కెప్టెన్ కపిల్ దేవ్

ప్రస్తుతం టీమిండియా ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌తో బిజీగా ఉంది. ఐర్లాండ్‌పై రెండు టీ20ల సిరీస్ ఓడిపోయిన తర్వాత.. పటిష్టమైన ఇంగ్లాండ్‌పై గెలిచి పరువు నిలబెట్టుకోవాలని యంగ్ టీమిండియా తహతహలాడుతోంది. ఇప్పటికే తొలి టీ20 వర్షం కారణంగా రద్దు అయింది. ఇక ఈ రోజు (జూలై 4) రెండో టీ20 జరగనుంది. ఈ క్రమంలోనే టీమిండియా దిగ్గజ మాజీ క్రికెటర్, 1983 వరల్డ్ కప్ విన్నింగ్ కెప్టెన్ కపిల్ దేవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీమిండియా స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వయసు గురించి ఎవరు మాట్లాడాల్సిన అవసరం లేదని అన్నారు.వాళ్లిద్దరూ పరుగులు చేస్తున్నంత కాలం వారి వయసు గురించి చర్చ అనవసరం అని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే కెరీర్ చివరి దశకు వచ్చిన




తర్వాత వయసు రిత్యా వారి ఫిట్‌నెస్, ఫామ్ వేగంగా పడిపోతుందని పేర్కొన్నారు. అలా చూస్తే వారి కెరీర్ ఎక్కువ రోజులు కొనసాగే అవకాశం లేదని, దాని కోసం పెద్దగా చర్చ అవసరం లేదనే ఉద్దేశంతో కపిల్ దేవ్ మాట్లాడినట్లు తెలుస్తోంది. అయితే ప్రస్తుతం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ 2027 వన్డే వరల్డ్ కప్ ఆడాలనే టార్గెట్‌తో ఉన్నారు. మరి అది ఎంత వరకు సాధ్యం అవుతోందో చూడాలి. ప్రస్తుతం అయితే ఈ నెల 14 నుంచి ఇంగ్లాండ్‌తో జరగబోయే వన్డే సిరీస్ కోసం వారిద్దరూ రెడీ అవుతున్నారు. ఇప్పటికే అలీబాగ్‌లో విరాట్ కోహ్లీ ప్రాక్టీస్ కూడా మొదలుపెట్టేశాడు. రోహిత్ కూడా ఈ సిరీస్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడు. ఇద్దరికీ ఇంగ్లాండ్‌లో మంచి రికార్డులు ఉన్నాయి. పైగా వారికి ఉన్న అనుభవంతో ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో కచ్చితంగా రాణిస్తారని క్రికెట్ అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# కేప్ వెర్డేపై అర్జెంటీనా విజయం

### ఆగని మెస్సీ రికార్డుల మోత

ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ రికార్డుల మోత మోగించాడు. అటు గోల్స్?తో పాటు ఆడిన మ్యాచ్?ల పరంగా సరికొత్త మైలురాళ్లను అందుకున్నాడు. రెండు వేర్వేరు ఫిఫా వరల్డ్ కప్ ఎడిషన్లలో ఏడు చొప్పున గోల్స్ సాధించిన తొలి ఫుట్‌బాలర్‌గా మెస్సీ నిలిచాడు. 2022 ఖతార్ వరల్డ్ కప్‌లో 7 గోల్స్ చేసిన మెస్సీ, ఇప్పుడు 2026 టోర్నమెంట్‌లో కూడా అదే జోరును ప్రదర్శిస్తున్నాడు. అలాగే, ఫిఫా టోర్నమెంట్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా నిలిచాడు. శనివారం అర్జెంటీనాతో ఆఫ్రికన్ దేశం కేప్ వెర్డే జట్టు తలపడింది. ఈ మ్యాచ్‌లో ఆడటం ద్వారా మెస్సీ ఈ ఫీట్‌ను సాధించాడు. ప్రపంచకప్‌లో అతనికి ఇది 30వ మ్యాచ్. ఫిఫా వరల్డ్ కప్ చరిత్రలో వరుసగా ఎనిమిది మ్యాచ్‌లలో గోల్స్ చేసిన మొదటి ఆటగాడిగా మెస్సీ మరో చరిత్ర సృష్టించాడు. 29వ నిమిషంలో మెస్సీ చేసిన గోల్?తో ఈ అరుదైన ఫీట్‌ను అందుకున్నాడు. ఈ తాజా గోల్‌తో ఫిఫా వరల్డ్ కప్ చరిత్రలో మెస్సీ ఖాతాలో మొత్తం 20 గోల్స్ చేరాయి. 2022లో ఖతార్ వేదికగా జరిగిన ప్రపంచకప్‌లో అర్జెంటీనాను విజేతగా నిలిపిన మెస్సీ, వరుసగా రెండోసారి ప్రపంచ టైటిల్‌ను కైవసం చేసుకునే దిశగా జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. ప్రస్తుత టోర్నమెంట్‌లోనూ తన అసాధారణమైన విజన్, అనుభవం, గోల్స్ చేసే నైపుణ్యంతో అర్జెంటీనాను నాకౌట్ దశకు చేర్చాడు. ఈ ప్రపంచకప్ 'గోల్డెన్ బూట్' రేసులో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఈ మ్యాచ్ కేవలం లియోనెల్ మెస్సీకి మాత్రమే కాకుండా, అర్జెంటీనా కోచ్ లియోనెల్ స్కలోనీకి కూడా అత్యంత ప్రత్యేకమైనది. 2018లో అర్జెంటీనా జాతీయ జట్టు మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన స్కలోనీ, కోచ్‌గా 100వ అంతర్జాతీయ మ్యాచ్ మైలురాయిని చేరుకున్నారు. స్కలోనీ మార్గదర్శకత్వంలోనే అర్జెంటీనా కోపా అమెరికా, ఫిఫా ప్రపంచకప్ వంటి ప్రతిష్టాత్మక టోర్నీలను గెలుచుకుంది. అర్జెంటీనా, కేప్ వర్దె మధ్య జరిగిన రౌండ్ ఆఫ్ 32 పోరు అత్యంత ఉత్కంఠభరితంగా సాగింది. మ్యాచ్ ప్రారంభం నుంచి అర్జెంటీనా ఆధిపత్యం ప్రదర్శించగా, మెస్సీ 29వ నిమిషంలో గోల్ కొట్టి జట్టును 1-0తో ఆధిక్యంలోకి తీసుకెళ్లారు. ఈ కీలక పోరులో కేప్ వెర్డే జట్టుపై అర్జెంటీనా 3-2 తేడాతో విజయం సాధించింది.

# ఇక డాక్టర్ వెంకటేశ్ అయ్యర్!




సాధారణంగా క్రీడాకారులు తమ కెరీర్ కోసం చదువుపై పెద్దగా శ్రద్ధ పెట్టరు. ఒకవేళ ఫోకస్ పెట్టినా.. కెరీర్ కోసం మధ్యలోనే వదిలేస్తారు. అందుకే చాలా మంది స్టార్ క్రికెటర్లు, వరల్డ్ బెస్ట్ ప్లేయర్లకు కూడా కనీస విద్యార్హత డిగ్రీ కూడా ఉండదు.టీమిండియా దిగ్గజ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, సచిన్ టెండూల్కర్ ఇంటర్మీడియట్‌తోనే చదువును ఆపేయగా.. ధోనీ డిగ్రీని మధ్యలో వదిలేసాడు. కెరీర్‌లో బిజీగా ఉండటంతో ఈ దిగ్గజ ఆటగాళ్లంతా చదువును పక్కనపెట్టేసారు. అయితే అతి కొద్ది మంది మాత్రమే క్రీడా జీవితాన్ని కొనసాగిస్తూ ఉన్నత చదువులు చదివారు.అలాంటి అరుదైన జాబితాలోకి టీమిండియా ఆల్‌రౌండర్, ఆర్‌సీబీ స్టార్ వెంకటేశ్ అయ్యర్ వస్తాడు. భారత క్రికెట్ చరిత్రలోనే అత్యధిక విద్యార్హత కలిగిన ఏకైక ప్లేయర్ వెంకటేశ్ అయ్యర్ అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అతి త్వరలోనే అతను డాక్టర్ వెంకటేశ్ అయ్యర్‌గా మారిపోనున్నాడు.క్రికెట్‌తో పాటు చదువులో రాణిస్తున్న సవ్యసాచి వెంకటేశ్ అయ్యర్. ఇండోర్‌లోని ప్రఖ్యాత 'దేవి అహల్యా విశ్వవిద్యాలయం' నుంచి వెంకటేశ్ అయ్యర్ ఫైనాన్స్ అండ్ ఇంటర్నేషనల్ బిజినెస్ విభాగంలో (మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్) పూర్తి చేశాడు. ఇండోర్‌లోని ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ నుంచి (బ్యాచిలర్ ఆఫ్ కామర్స్) డిగ్రీ పట్టా అందుకున్నాడు. వెంకటేశ్ అయ్యర్ సీఏ ఇంటర్మీడియట్ పరీక్షలను కూడా క్లియర్ చేశారు. ఆ సమయంలోనే ఆయనకు 'బిగ్ ఫోర్' అకౌంటింగ్ సంస్థల్లో ఒకటైన డెలాయిట్ నుంచి క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో 15 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగం కూడా వచ్చింది. కానీ క్రికెట్‌పై ఉన్న మక్కువతో ఆ ఉద్యోగ అవకాశాన్ని వదులుకుని పూర్తిస్థాయి క్రికెటర్‌గా మారాడు. అయినా తనకు ఇష్టమైన చదువును వెంకటేశ్ అయ్యర్ పక్కనపెట్టలేదు. ఐపీఎల్‌తో పాటు టీమిండియా తరపున కోట్లు ఆర్జించినా.. చదువుపై తన మక్కువను కొనసాగిస్తున్నాడు. ప్రస్తుతం ఫినాన్స్‌లో పీహెచ్‌డీ చేస్తున్నాడు. త్వరలోనే డాక్టర్ వెంకటేశ్ అయ్యర్‌గా మారిపోనున్నాడు. ఈ తరం క్రీడాకారులంతా వెంకటేశ్ అయ్యర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని నెటిజన్లు సూచిస్తున్నారు. ఏ రంగంలో రాణించినా చదువును అశ్రద్ధ చేయవద్దని హితవు పలుకుతున్నారు. బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపిచంద్ కూడా ఓ ఇంటర్వ్యూలో ఇదే విషయాన్ని చెప్పారు. అథ్లెట్లు తమ క్రీడలతో పాటు చదువులపై కూడా ఫోకస్ పెట్టాలని సూచించారు. అందరికి సక్సెస్ రాదని, అలాంటి పరిస్థితుల్లో చదువు ఉపయోగపడుతుందని చెప్పారు.

# టీమిండియాపై పాక్ కోచ్ ప్రశంసల వర్షం!

భారత్, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ అంటే.. ప్రపంచవ్యాప్తంగా ఎంతో క్రేజ్ ఉంది. వేదిక ఎక్కడైనా.. ఈ మ్యాచ్ వచ్చిందంటే చాలు స్టేడియాలు నిండిపోతాయి, కోట్లాది మంది ప్రజలు టీవీలకు అతుక్కుపోతారు. ఇక మైదానంలోనూ ఆటగాళ్ల మధ్య భావోద్వేగాలు తారాస్థాయికి చేరతాయి. అందుకే దాయాదుల మధ్య మ్యాచ్‌కు ఎనలేని క్రేజ్ ఉంది. ఇక పల్వామా ఉగ్రదాడి తర్వాత భారత ఆటగాళు .. పాక్ క్రికెటర్లకు షేక్ హ్యాండ్ ఇవ్వడం మానేశారు. అప్పటి నుంచి చాలాసార్లు మ్యాచ్ జరిగినా.. నో షేక్ హ్యాండ్ మాత్రం కొనసాగించారు. అయితే భారత్ అంటే చాలు.. ఆ దేశ మాజీలు, ప్రస్తుత క్రికెటర్లు విద్వేషపూరిత మాటలు మాట్లాడతారు. కానీ పాక్ క్రికెట్ జట్టు హెడ్ కోచ్ మాత్రం అందుకు భిన్నంగా కామెంట్స్ చేశాడు. ప్రస్తుతం పాకిస్థాన్‌కు పరిమిత ఓవర్ల క్రికెట్‌లో హెడ్ కోచ్ మైక్ హెస్సన్ ఉన్నాడు. ఇటీవల అతడు భారత క్రికెట్ జట్టుపై ప్రశంసల వర్షం కురిపించాడు. ప్రస్తుతం ప్రపంచంలోనే టీమిండియా అత్యుత్తమ టీమ్ అని పొగడ్తలతో ముంచెత్తాడు. పాకిస్థాన్ మాత్రమే కాకుండా ప్రపంచంలోని ప్రతి జట్టు భారత జట్టును ఓడించడానికి ఇబ్బంది పడుతోందన్నాడు. "గతేడాది జరిగిన ఆసియా కప్ 2025లో భారత్‌తో జరిగిన మూడు మ్యాచ్‌లు మినహా మిగిలిన అన్ని మ్యాచ్‌లలో మేం గెలిచాం. నిజానికి ప్రస్తుతం ప్రపంచంలోని ఏ జట్టైనా భారత్‌ను ఓడించాలంటే తీవ్రంగా శ్రమిస్తోంది. కేవలం పాకిస్థాన్ జట్టు మాత్రమే కాదు, ప్రతి జట్టుదీ ఇదే పరిస్థితి ఉంది. ప్రస్తుతం భారత్ అత్యుత్తమ జట్టు మాత్రమే కాదు.. మిగిలిన జట్ల కంటే ఎంతో ముందుంది. పాకిస్థాన్ ఐసీసీ టోర్నీల్లో నాకౌట్ మ్యాచ్‌లకు పదే పదే అర్హత సాధించాలంటే అన్ని జట్లపై కూడా మంచి ప్రదర్శన చేసి, విజయాలు సాధించాల్సి ఉంటుంది" అని మైక్ హెస్సన్ పేర్కొన్నాడు. కాగా ఆసియాకప్ 2025 విజేతగా భారత్ నిలిచింది. ఈ టోర్నీలో భారత్, పాక్ మధ్య మూడు మ్యాచ్‌లు జరిగాయి. మూడింట్లోనూ టీమిండియా ఘన విజయం సాధించింది. లీగ్ స్టేజ్‌లో ఓసారి, సూపర్-8లో మరోసారి, ఫైనల్‌లో ఇంకోసారి ఆ జట్టుపై భారత్ విక్టరీ నమోదు చేసింది.

# అంతర్జాతీయ క్రికెట్‌లోకి వైభవ్ అరంగేట్రం




ప్రపంచ క్రికెట్ అభిమానులు ఎప్పు డెప్పుడా అని ఎదురుచూ స్తున్న క్షణం రానే వచ్చింది. ఐపీఎల్‌తో పాటు, ఇండియా ఏ తరఫున సత్తాచాటిన 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ .. టీమిండియా తరఫున అరంగేట్రం చేశాడు. ఇంగ్లాండ్‌తో జరుగు తున్న రెండో టీ20 మ్యాచ్‌లో అతడు టీమిండియా క్యాప్ అందుకున్నాడు. తిలక్ వర్మ చేతుల మీదుగా వైభవ్ సూర్యవంశీ భారత జట్టు క్యాప్ అందుకు న్నాడు. ఇక ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్.. తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. వైభవ్ సూర్యవంశీ 15 ఏళ్ల 99 రోజుల వయసులో టీమిండియా తరఫున అరంగేట్రం చేశాడు. దీంతో భారత్ తరఫున డెబ్యూ చేసిన అతి పిన్న వయస్కుడిగా ఈ బుడ్డోడు రికార్డు క్రియేట్ చేశాడు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. దీంతో ఇవాళ్టి మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌లో ఆధిక్యంలోకి వెళ్లాలని ఇరు జట్లూ భావిస్తున్నాయి. టాస్ గెలిచిన భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. సంజూ శాంసన్ ప్లేసులో వైభవ్ తుది జట్టులోకి వచ్చాడు. దీంతో సంజూ బెంచ్‌కే పరిమితమ య్యాడు. కాగా ఐర్లాండ్‌తో టీ20 సిరీస్ సహా.. ఇంగ్లాండ్‌తో తొలి టీ20లో సంజూ శాంసన్ విఫలమయ్యాడు. దీంతో అతడిని తప్పించి.. వైభవ్ సూర్యవంశీని జట్టులోకి తీసుకోవాలని డిమాండ్‌లు వినిపించాయి. కానీ మేనేజ్‌మెంట్ మాత్రం సంజూపై విశ్వాసం ఉంచింది. కానీ రెండో టీ20లో మాత్రం చోటు కల్పించింది. దీంతో క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది.

## గౌరవ్ రెడ్డి విధ్వంసకర శతకం




తెలంగాణ టీ20 ప్రీమియర్ లీగ్(టీజీ20) టోర్నీలో మరో శతకం నమోదైంది. అనురాగ్ నల్గొండ నైట్స్ ఓపెనర్, హైదరాబాద్ కుర్రాడు గౌరవ్ రెడ్డి(47 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్స్‌లతో 101 నాటౌట్) విధ్వంసకర శతకంతో చెలరేగాడు. టీ20ల్లో గౌరవ్ రెడ్డికి ఇదే తొలి సెంచరీ. శుక్రవారం ఉప్పల్ స్టేడియం వేదికగా మెదక్ ఫాల్కన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గౌరవ్ రెడ్డి ఈ ఫీట్ సాధించాడు. అతని సెంచరీ ధాటికి అనురాగ్ నల్గొండ నైట్స్ 8 వికెట్ల తేడాతో మెదక్ ఫాల్కన్స్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 180 పరుగులు చేసింది. విక్రమ్ నాయక్(31 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 48 నాటౌట్), వరుణ్ ఎర్రమ్(29 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 44 నాటౌట్) టాప్ స్కోరర్లుగా నిలిచారు. శ్రుంజిత్ రెడ్డి(30), రవి తేజ(33) దూకుడుగా ఆడారు. నల్గొండ బౌలర్లలో రక్షణ్ రెడ్డి, అనికేత్ రెడ్డి, ఇయాన్ సతని తలో వికెట్ తీసారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609